
# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | గురువారం | 05.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


## తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

- ములుగు జిల్లాలో భారీ భూకంపం
- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జనం
- ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీసిన జనం
- కొన్ని సెకన్ల పాటు కంపించిన భూమి
- ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత
- తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం
- ఏపీ, తెలంగాణలో పలు జిల్లాల్లో కంపించిన భూమి
- మళ్లీ భూకంపం వచ్చే అవకాశం : నిపుణులు

2లో






## గవర్నర్ ప్రిన్సిపల్ కార్యదర్శిగా దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు

హైదరాబాద్, ప్రజాభూమి



రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకోవడంతో ఖాళీ ఆయన స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## ఉద్యోగ, ఉపాధి కల్పనే

# నా ధ్యేయం

### కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తా : సీఎం రేవంత్‌రెడ్డి

- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి ఆగదు
- ప్రజా పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తా..
- ఉద్యోగాల ఊసే లేకుండా గత పదేళ్ల కాలంలో పాలన
- యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరిస్తుంది
- రాష్ట్రాన్నినిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారు
- వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు
- అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుంది
- ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగాలు
- యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం
- యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం
- యువ వికాసం సభా వేదికపై సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి
- గ్రూప్-4 అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేత





ప్రజాభూమి పెద్దపల్లి ప్రతినిధి :

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత తమకే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పెద్దపల్లిలో బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా యువ వికాసం సభను నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రత్యేక స్టాల్స్ ను సభ వద్ద ఏర్పాటు చేశారు. ఈ స్టాల్స్ లో ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, డీ.ఈ.ఈ.టి, ఏ.ఎల్.ఈ.ఏ.పి, టాస్క్, ఎన్.ఎస్.ఐ.సి, న్యాక్, టామ్ కామ్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా కూడా స్టాల్ ఏర్పాటు చేయగా, ముఖ్య మంత్రి పరిశీలించారు. అలాగే రూ. 1024 కోట్ల 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు సీఎం.

మిగతా 2లో...



## తెలంగాణలో పెట్టుబడులకు గూగుల్‌తో కుదిరిన ఒప్పందం

- హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్
- సీఎం రేవంత్ నివాసంలో గూగుల్ ప్రతినిధి బృందం భేటీ
- డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజ
- గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా ఉంది
- ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ హైదరాబాద్ మేటి
- ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధికి కేంద్రంగా హైదరాబాద్
- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

2లో

## కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

- చరిత్ర చెరిపేస్తున్నారంటూ సీఎంపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ప్రజాభూమి



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలంగాణ తల్లిని మూర్తీభవించిన స్త్రీగా రూపొందించారని.. ఆయనపై కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారిస్తే చరిత్ర క్షమించదని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన తెలంగాణ సాహితీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి చరిత్రను చెరిపేసేందుకు యత్నిస్తున్నారంటూ మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. నాడు ఇందిరాగాంధీ ప్రతిష్టించిన భరతమాత రూపాన్ని వాజ్‌పేయి అధికారంలోకి రాగానే మార్చలేదని గుర్తు చేశారు. 'దేశంలో ఎన్నో చోట్ల అధికార మార్పిడి జరిగింది. తెలుగుతల్లి

మిగతా 2లో...

## రేవంత్ ఒక్కొక ఆడబిడ్డకు 30 వేలు బాకీ

- మహాలక్ష్మీ పథకం కింద ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ. 2500 ఇవ్వాల్సిందే..
- అబద్దాలు చెప్పి అధికారంలోకి కాంగ్రెస్ వచ్చింది : ఎమ్మెల్సీ కవిత డిమాండ్

2లో



## రాష్ట్రంలో మరో రెండు కొత్త బస్ డిపోలు ఏర్పాటు

- అనుమతులు మంజూరు చేసిన తెలంగాణ సర్కార్!
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీకి మంచి రోజులు వస్తున్నాయి
- ఆర్టీసీ లాభాల్లోకి అడుగు పెట్టింది : మంత్రి పొన్నం

2లో




## ఇవి విజయోత్సవాలు కాదు వికృత ఉత్సవాలు..

- ఏడాదిలో ఏం సాధించారని సెలబ్రేషన్స్
- కాంగ్రెస్ సర్కార్ పై బండి విమర్శలు

హైదరాబాద్, ప్రజాభూమి



తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఏం సాధించిందని విజయోత్సవాలు చేసుకుంటుందని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏడాది కాలంలో ఏం సక్సెస్ సాధించారో చెప్పాలంటూ

మిగతా 2లో...

# రేవంత్ ఒక్కొక్క ఆడబిడ్డకు 30 వేలు బాకీ

హైదరాబాద్, ప్రజాభూమి

అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలన్నీ అమలు చేసేంత వరకు వెంటపడుతూనే ఉంటామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తేల్చిచెప్పారు. ప్రభుత్వంలో జరిగే తప్పులను తెలంగాణ జాగృతి సంస్థ ఎప్పటికప్పుడు ఎత్తిచూపిస్తుందన్నారు. బుధవారం నాడు తన నివాసంలో జరిగిన తెలంగాణ జాగృతి వరంగల్, నల్గొండ జిల్లాల నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ కవిత ప్రసంగించారు.

ముఖ్యమంత్రి తమకు ఏదో చేస్తారన్న విశ్వసం ప్రజల్లో లేదని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఇంకా ఇవ్వడం లేదు. నెలకు రూ. 2500 చొప్పున రూ. 30 వేలు ఒక్కో మహిళకు సీఎం బాకీ ఉన్నారు. రూ. 2 వేలు పెన్షన్ పెంచామని చెప్పారు కానీ పెంచలేదు. ఆ మొత్తం కూడా ఒక్కొక్కరికి రూ. 24 వేలు సీఎం బాకీ పడ్డారు. వీటన్నింటిపై మనం ప్రభుత్వాన్ని ప్రశ్నించాలి అని కవిత చెప్పారు.మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడే తెలంగాణ తల్లికి నిజమైన నివాళి అర్పించినవాళ్లవుతారని స్పష్టం చేశారు. తెలంగాణ తల్లి రూపురేఖలు మార్పు పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిమళ్లింపు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. ప్రజల పట్ల ప్రేమపూర్వకంగా వ్యవహరించడం, ప్రజా సమస్యలపై ప్రశ్నించడమే తెలంగాణ సంస్కృతి అని తెలిపారు.కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు నాగార్జున సాగర్ ప్రాజెక్టు తెలంగాణ చేతిలో ఉండేదని, ఇప్పుడు అక్కడ కేంద్ర బలగాలు మోహరించాయని తెలిపారు. "నరసింహావతారంలా పేగులు మెడల వేసుకుంటా అని సీఎం అంటున్నారు కాదా ? నిజంగా ధైర్యం ఉంటే నాగార్జున సాగర్ వద్ద నరసింహావతారం ఎత్తి కేంద్ర బలగాలను వెనక్కి పంపించి మన నీళ్లు మనకు తీసుకురావాలని సవాలు చేస్తున్నాను" అని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా కృష్ణ జలాలను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి పట్టనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని అన్నారు.ఏ హస్టల్ లో ఏ ఆడపిల్లకు అన్యాయం జరిగి చనిపోయినా అక్కడికి వెళ్లి ఆ అన్యాయాన్ని ప్రశ్నించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాము. ఆ తర్వాత దేశ వ్యాప్తంగా వస్తున్న సామాజిక మార్పులను పరిగణలోకి తీసుకొని బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం అంశాన్ని తీసుకున్నాము అని వ్యాఖ్యానించారు. గతంలో ప్రారంభించిన కార్యచరణను ముందుకు తీసుకెళ్తామని ప్రకటించారు. అనేక వర్గాల నుంచి తమకు మద్దతు వస్తోందని చెప్పారు.

# కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ తల్లి రూపం మార్చొద్దు

మొదటిపేజీ తరువాయి

విగ్రహ రూపం మారలేదు. కన్నడమాత విగ్రహం రూపు మారలేదు. కానీ, ఈ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కోపంతో తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. నాలుగేళ్ల తర్వాత రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టిన స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం. అధికారం ఉందని సాయుధ బలగాల నడుమ మీ నాటకాలు కొంతకాలం సాగుతాయి. కానీ, ఎల్లకాలం ఇదే పరిస్థితి ఉండదు.' అంటూ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. సింహాలు తమ గాథ చెప్పుకోకపోతే.. వేటగాళ్లు చెప్పే పిట్ట కథలే చరిత్రగా నిలిచిపోతాయనేది అక్షర సత్యమని కేటీఆర్ అన్నారు. 'యుద్ధంలో గెలిచిన వాడే పరాజితుల చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తుంటారు. ఇదే తెలంగాణలో జరుగుతుంది. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం గురించి సీఎంకు ఒక్క మాట రాదు. శ్వేతసౌధం లాంటి అంబేద్కర్ సచివాలయం గురించి ఒక్క మాట రాదు. పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ గురించి ఒక్క మాట రాదు. ఈ పదేళ్లలో జరిగిన నిర్మాణాల గురించి సీఎంకు ఒక్క మాట రాదు. ఎందుకంటే పరాజితుల చరిత్రను చెరిపేయాలనే మూర?పు నాయకులు ఉన్నారు. ఈ సీఎం తెలంగాణ తల్లి విగ్రహాన్ని పేదరికానికి, సమస్యలకు చిహ్నంగా ప్రతిష్ఠించాలని అనుకుంటున్నారు. కేసీఆర్ చేసిన పోరాటాన్ని రూపుమాపుతా అంటున్నారు. ఇది ఆమోదయోగ్యం కాదు.' అని కేటీఆర్ అన్నారు. తమ పదేళ్ల పాలనలో బతుకమ్మ, బోనాల పండుగలను రాష్ట్ర పండుగలుగా జరుపుకొన్నామని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక మన చరిత్రను ఎలుగెత్తి చాటుకునే ప్రయత్నం చేశామని.. తాము పార్టీ నాయకుల పేర్లు పెట్టి ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించలేదని అన్నారు. తెలంగాణ చరిత్ర శాశ్వతంగా నిలవాలనే ప్రయత్నంతో.. కవులు, కళాకారులకు, సాహితీవేత్తలకు పెద్దపీట వేశామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు ఆయా ప్రాంతాల దేవుళ్ల పేర్లు పెట్టామన్నారు. కార్యక్షేత్రంలో ప్రతి రోజూ కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడుతోన్న బీఆర్ఎస్ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. మరో నాలుగేళ్లు ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ రోజు తెలంగాణ భవన్ జనతా గ్యారేజీగా మారిందని.. హైడ్రా, మూసీ బాధితులతో పాటు పలువురు క్యూ కడుతున్నారని చెప్పారు.

# ఇవి విజయోత్సవాలు కాదు వికృత ఉత్సవాలు..

మొదటిపేజీ తరువాయి

మండిపడ్డారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బుధవారం రేవంత్ సర్కార్ పై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ దృష్టిలో.. పిల్లలకు పురుగుల అన్నం పెట్టడం విజయం.. వారి చావులు ఉత్సవం అని బండి సంజయ్ విమర్శించారు. యువతకు ఉద్యోగాలివ్వక పోవడం.. వారికి సంకెళ్లేయడం, రైతులను మోసం చేయడం.. వారికి ఉరి తాళ్లేయడం, ఆడబిడ్డలను ఆగం చేయడం.. వారి కన్నీళు చూడటం, ఇళ్లు ఇస్తామని మోసం చేయడం.. ఉన్న ఇళ్లు కూల్చడం, రుణమాఫీ చేస్తామని మాట తప్పడం.. అప్పులకు నోటీసులివ్వడం, ఏడాది అరాచక పాలన.. ప్రజల చావులు, గోసలు కాంగ్రెస్ విజయమా? ఉత్సవమా? ఇవి విజయోత్సవాలు కావు.. వికృత ఉత్సవాలు అని బండి సంజయ్ పేర్కొన్నారు. ఏడాదికి 2లక్షలు ఉద్యోగాలు ఇస్తామన్న హామీలు ఎటు పోయాయని బండి నిలదీశారు.

# రాష్ట్రంలో రెండు కొత్త బస్ డిపోలు ఏర్పాటు

హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి రాష్ట్రంలో కొత్త బస్ డిపోలు ఏర్పాటు కాబోతున్నాయి. ఈ మేరకు రేవంత్ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. ములుగు, పెద్దపల్లి జిల్లా కేంద్రాల్లో కొత్త బస్ డిపోలు ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్డర్ కాపీలను త్వరలో స్థానిక ప్రజా ప్రతినిధులకు అందించనున్నట్లు రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీకి మంచి రోజులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి అడుగు పెట్టిందని మంత్రి పొన్నం వెల్లడించారు. "దాదాపు ఆర్టీసీలో 10, 15 సంవత్సరాల తర్వాత రెండు కొత్త డిపోలను ఇస్తున్నాం. రేవంత్ రెడ్డి నాయకత్వంలో రవాణాశాఖ మంత్రిగా నాకు చాలా సంతృప్తిని ఇస్తున్నది. గత 10, 15 సంవత్సరాలుగా నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని ఈ రోజు లాభాల బాటలోకి తీసుకుపోతున్నాం. తెలంగాణలో మరో రెండు ఆర్టీసీ కొత్త బస్సు డిపోలు మంజూరు చేస్తున్నాం. ఆర్టీసీలో నూతన ఉద్యోగ నియామకాలు, నూతన బస్సుల కొనుగోలు, పలు సంస్కరణలు ,కార్మికుల సంక్షేమం కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నం. ప్రజల సౌకర్యార్థం జిల్లా కేంద్రాలుగా ఉన్న పెద్దపల్లి ములుగు జిల్లా లోని ఏటూరు నాగారంలో రెండు నూతన ఆర్టీసీ బస్సు డిపోలు ఏర్పాటు చేస్తున్నాం" అని పొన్నం వివరించారు. ములుగు, పెద్దపల్లి జిల్లాలో ఏర్పాటు చేసే బస్సు డిపోలకు సంబంధించి ఇప్పటికే ఆర్డర్లు జారీ అయినట్లు మంత్రి పొన్నం తెలిపారు. "కొత్త బస్ డిపోలకు సంబంధించిన ఆర్డర్ కాపీలను త్వరలోనే ఆయా జిల్లాల మంత్రులు అయిన సీతక్క, శ్రీధర్ బాబుకు అందిస్తాం. తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ ముందడుగు వేస్తుందనడానికి ఈ బస్సు డిపోలు నిదర్శనం. రెండు కొత్త డిపోల ద్వారా ఆ ప్రాంత ప్రయాణీకులకు ఎంతో మేలు కలగనుంది. ములుగు జిల్లా మూడు, నాలుగు జిల్లాలకు సరిహద్దు. సమ్మక్క సారలమ్మ కొలువైన ప్రాంతం. తొందరలోనే అక్కడ బస్సు డిపో నిర్మాణం చేపట్టి ప్రయాణీకులకు అందుబాటులోకి తీసుకొస్తాం. పెద్దపల్లి పారిశ్రామిక కేంద్రం. జిల్లా కేంద్రం చేసినప్పటికీ బస్సు డిపో లేదు. అక్కడి శాసనసభ్యుడు, మంత్రి శ్రీధర్ బాబు సూచన మేరకు ఈ బస్సును మంజూరు చేస్తున్నాం. ములుగు, పెద్దపల్లి జిల్లా ప్రజలకు రవాణాశాఖ మంత్రిగా నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అందిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్ బస్సులలో ఫ్రీగా ప్రయాణించేలా నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి జీవం పోసినట్లు అయ్యింది. సర్కారు నిర్ణయంతో ఆర్టీసీకి మంచి ఆదాయం అందుతోంది.

# ఉద్యోగ, ఉపాధి కల్పనే నా ధ్యేయం





మొదటిపేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఎందరో నిరుద్యోగులు పోరాటం చేసి సాధించుకున్నారని, వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని అవకాశాలను నిరుద్యోగులకు చేరువ చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే 54 వేలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అలాగే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి యువకుల్లో వృత్తి నైపుణ్యతను పెంపొందించే చర్యలకు శ్రీకారం చుట్టామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో, ఉద్యోగాల ఊసే లేకుండా పరిపాలించిందని, తాము ఉద్యోగాలు ఇస్తుంటే యువకులను రెచ్చగొట్టేలా బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన ధ్యేయమని, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ.. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. సోషల్ మీడియాలో తమ ప్రభుత్వంపై ఎన్నో దుష్ప్రచారాలు సాగిస్తున్నారని, తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం వాటికి సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలోనే గ్రూప్-4 ద్వారా ఎంపికైన అభ్యర్థులకు





యువ వికాసం సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. కాంగ్రెస్ పాలనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని, పదేళ్ల పాలనను.. ఏడాది పాలనను పోల్చి చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామని సీఎం రేవంత్ కోరారు. ప్రతిపక్షాల చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోనే అత్యధికంగా వడ్లు పండిస్తున్న జిల్లా పెద్దపల్లి అని? అన్నారు. ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. మోదీ సీఎం, పీఎంగా ఉంటూ గుజరాత్‌లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నియామక పత్రాలు ఇచ్చామని అన్నారు. ఉద్యోగాలపై మాట్లాడాలని మోదీ, కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కు సవాల్ విసిరారు. వడ్లు పండించమని చెప్పామని, అందుకే మద్దతు ధర, బోనస్ ఇస్తున్నామని చెప్పారు. చాలా ఏళ్ల తర్వాత ఆడబిడ్డల కళ్లలో సంతోషం చూశానని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేస్తామని పేర్కొన్నారు. కోటి మంది ఆడబిడ్డలు ఓటేస్తే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శాతవాహన వర్సిటీకి ఇంజినీరింగ్, లా కాలేజీలు మంజూరు చేస్తామని ప్రకటించా రు. సీఎం వెంట ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, ప్రభుత్వ విప్ లు ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు రాష్ట్ర స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పెట్టుబడులకు గూగుల్‌తో కుదిరిన ఒప్పందం

హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ ప్రభుత్వం దిగ్గజ సంస్థ గూగుల్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు గూగుల్ ముందుకొచ్చింది. దేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ని హైదరాబాద్‌లో నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే అయిదవది కాగా, ఏషియా పసిఫిక్ జోన్లో టోక్యో తర్వాత ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ కావడం విశేషం గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ అనేది ప్రత్యేకమైన అంతర్జా తీయ సైబర్ సెక్యూరిటీ హబ్ . ఈ సేఫ్టీ సెంటర్ అధునాతన భద్రత తో పాటు ఆన్‌లైన్ సేఫ్టీ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అత్యాధునిక పరిశోధన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, రీసెర్చర్లకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా మారనుంది. భారతదేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించాలన్న లక్ష్యంతో ఈ సేఫ్టీ సెంటర్ పని చేస్తుంది. ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగులున్న గూగుల్ సంస్థ అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్ లో నిర్మిస్తోందని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్ఈసీని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు దేశంలోని పలు రాష్ట్రాలు పోటీ పడ్డాయి. కానీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. దాంతో హైదరాబాద్‌లో ఈ అత్యాధునిక సెంటర్ ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపింది. ఈ సేఫ్టీ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు గూగుల్ ముందుకు రావటం చాలా ఆనందంగా, గర్వంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

గూగుల్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వ భాగస్వామ్య ఒప్పందం చేసుకోవటంతో హైదరాబాద్ మరోసారి ప్రపంచంలో మేటీ ఐటీ, ఇన్నోవేషన్ హబ్‌గా అందరి దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. గూగుల్ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ అధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం జూబ్లీహిల్స్ లోని నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో భేటీ అయ్యారు. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని ఈ సందర్భంగా హాన్సెన్ అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో అయిదు ఫేమస్ టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, ఆపిల్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుంది. ఈ సెంటర్ ఏర్పాటుతో వేల సంఖ్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని' చెప్పారు. హైదరాబాద్ లో భారతదేశంలోనే మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ను స్థాపించేందుకు సీఎం రేవంత్ రెడ్డిని గూగుల్ సీఐఓ కలిశారు. ఆసియా పసిఫిక్ రీజియన్‌లో టోక్యో తర్వాత ఏర్పాటు చేసే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ హైదరాబాద్ లో స్థాపించడం గమనార్హం. ఈ సెంటర్ అధునాతన భద్రత, ఆన్లైన్ భద్రత ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇటీవల యూఎస్ఏ లోని గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం రేవంత్ రెడ్డి సందర్శించిన సందర్భంగా అక్కడ గూగుల్ సమస్త ప్రతినిధులతో పలు అంశాలను సీఎం రేవంత్ రెడ్డి చర్చించారు. హైదరాబాద్ నగరంలో జిఎస్ఈసిని ఏర్పాటు చేసేందుకు, గూగుల్ ముందుకు రావడం తనకు గర్వంగా ఉందంటూ సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు.

గూగుల్ తో జరిగిన ఒప్పందంతో డిజిటల్ భద్రతను మరింత పటిష్టం చేసేందుకు అవకాశం ఉంటుందని, సైబర్ సెక్యూరిటీ కార్యక్రమాలలో హైదరాబాద్ అగ్రగామిగా నిలుస్తుందని సీఎం రేవంత్ అన్నారు. ఈ సందర్భంగా హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన అయిదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంఆ పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు.

# తెలుగు రాష్ట్రాల్లో భూకంపం

హైదరాబాద్, ప్రజాభూమి

బుధవారం ఉదయం ములుగు జిల్లాలో భూకంపం సంభవించింది. దీని ప్రభావం రెండు తెలుగు రాష్ట్రాలపై పడింది. కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో ప్రకంపనల తీవ్రత అధికంగా కనిపించింది. కూర్చున్న చోట చాలా మంది వణికిపోయారు. తెలంగాణలోని ఆదిలాబాద్ నుంచి ఇటు ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల వరకు భూకంప ప్రభావం కనిపించింది. 4 డిసెంబర్ 2024 బుధవారం ఉదయం 7 గంటల 27నిమిషాలకు రిక్టర్ స్కేల్‌పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. వరంగల్ కు ఈశాన్యంగా 85కిలోమీటర్లు, హైదరాబాద్‌కు ఈశాన్యంగా 218, విజయవాడకు ఉత్తరంగా 212 కిలోమీటర్ల దూరంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలిపింది. భూమికి 40కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు గుర్తించారు. తెలంగాణలో గడచిన 50ఏళ్లలో ఇదే అతిపెద్ద భూకంపం అని చెప్పుకోవచ్చు. హైదరాబాద్ కు 300కిలోమీటర్ల దూరంలోని మహారాష్ట్ర లాతూరులో సమీపంలో ఆసాలో 6.2 మాగ్నిట్యూడ్‌తో 1993 లో భారీ భూకంపం వచ్చింది. అప్పట్లో 8 వేల మందికిపైగా చనిపోయారు. గడచిన 30ఏళ్లలో హైదరాబాద్ సమీపంలో ఇదే అతిపెద్ద భూకంపం. 1993 సెప్టెంబర్ 30న తెల్లవారు జామున 3గంటల 55 నిమిషాలకు వచ్చిన భూకంపం చుట్టుపక్కల ప్రాంతాలను వణికించింది. ఇది గత 124 సంవత్సరాలలో హైదరాబాద్ సమీపంలో సంభవించిన అత్యంత బలమైన భూకంపం .గడచిన 31ఏళ్లలో వచ్చిన హైదరాబాద్ సమీపంలో వచ్చిన వాటిలో లాతూర్ భూకంపం అతిపెద్దది. ఇప్పటి వరకు వచ్చిన భూకంపాల తీవ్రత 5.0 లోపే ఉండేది. హైదరాబాద్ నుంచి 300కిలోమీటర్ల పరిధి తీసుకుంటే గడచిన 10ఏళ్లలో 12 భూకంపాలు 4 అంతకంటే ఎక్కువ తీవ్రత ఉన్నవి నమోదయ్యాయి. గడచిన 50ఏళ్లలో ఇవాళే తొలిసారిగా హైదరాబాద్ పరిధిలో 5 తీవ్రతకు మించి భూకంపం వచ్చింది.2020 ఏప్రిల్ 24 ఆసిఫాబాద్‌లో 4.8తీవ్రతతో భూకంపం సంభవించింది. దాని తర్వాత మహారాష్ట్రకు చెందిన బాస్మత్‌లో 4.6 తీవ్రతో 2024 మార్చిలో భూకంపం సంభవించింది. 57 ఏళ్ల కిందట భద్రాచలంలో అతిపెద్ద భూకంపం వచ్చింది. ఏప్రిల్ 13, 1969 న రాత్రి 9గంటల ప్రాంతంలో వచ్చిన ఈ భూకంప కేంద్రాన్ని భద్రాచలానికి 14.2 కిలోమీటర్ల దూరంలో గుర్తించారు. అయితే 20 కిలోమీటర్ల లోతున రావడంతో ప్రభావం తక్కువుగా ఉంది. 1969లో వచ్చిన భూకంపానికి సంబంధించి ప్రాణనష్టం జరిగినట్లుగా గుర్తించలేదు. హైదరాబాద్ మాత్రమే కాదు మొత్తం తెలంగాణ వ్యాప్తంగా తీసుకున్నా భూకంపాల తాకిడి ఎక్కువుగానే ఉంది. తెలంగాణలో, తెలంగాణకు 300కిలోమీ టర్ల పరిధిలో గడచిన 10ఏళ్లలో 17 భూకంపాలు.. 4 కంటే ఎక్కువ తీవ్రతతో వచ్చాయి. ఇవాళ ములుగులో వచ్చిన భూకంపం 40కిలోమీటర్ల లోతులో రావడం వల్ల తీవ్రత అంతగా తెలియలేదు. ఇది గోదావరి వాయువ్య, ఆగ్నేయ ఫాల్ట్ లైన్స్ పరిధిలో జరిగిందని.. ఈ ప్రాంతంలో భూకంపాల తీవ్రత ఉంటుందని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మిలాజీ ఇవాల్టి రిపోర్టులో చెప్పింది. లాతూరు భూకంప కేంద్రం 6కిలోమీటర్ల లోతులో ఉండటం.. మాగ్నిట్యూడ్ కూడా ఎక్కువుగా ఉండటం వల్ల దాని ప్రభావం ఎక్కువుగా కనిపించింది. ఒక వేళ ఇదే తీవ్రతతో భూమి పై పొరల్లో వస్తే ఇక్కడ కూడా తీవ్రత హెచ్చుగానే ఉండే అవకాశం ఉంటుంది. కాగా భూకంపం... చాలా భయంకరమైన ప్రకృతి విపత్తు. ఇది వచ్చిందంటే చాలు సమస్తాన్ని తుడిచిపెట్టేస్తుంది. భూకంపం తీవ్రతను బట్టి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవిస్తుంటాయి. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఈ విలయం వలన ఎంతో మంది ప్రాణాలు కోల్పోయారు. ఎంతో ఆస్తి నష్టం జరిగింది. ఇక భూకంపం సంభవించిన ప్రాంతాలు కోలుకోవడానికి ఏళ్ల సమయం పడుతుంది. ప్రస్తుతం భూకంపం టర్కీ, సిరియా దేశాలను అతలాకుతలం చేసింది. ఈ రెండు దేశాల్లో ఈ విపత్తు కారణంగా ఇప్పటివరకు 4500 మంది మరణించారు. 14వేల మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య ఇంకా పెరగవచ్చనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఆస్తి నష్టం ఎంతో ఇంకా అంచనా వేయలేదు. ఇప్పుడు ప్రపంచమంతా దీని గురించే మాట్లాడుకుంటోంది. భూకంపం వచ్చినప్పుడు శక్తివంతమైన తరంగాలను విడుదల అవుతాయి. వీటిని సీస్మిక్ తరంగాలు అంటారు. రాయి విసిరితే నీటిలో అలలు ఏర్పడినట్లే... భూకంప తరంగాలు భూమి లోపల, ఉపరితలంపై ప్రయాణిస్తా యి. అందులో రకాలు ఉంటాయి. అన్ని తరంగాలు అన్ని ప్రాంతాల్లో ప్రయాణించలేవు. తెలుగు రాష్ట్రాల్లో బుధవారం ఉదయం భూ ప్రకంపనలు భయాందోళనలకు గురిచేశాయి. ములుగు కేంద్రంగా వచ్చిన ఈ భూకంపం ప్రభావంతో దాదాపు 225 కి.మీ. వ్యాసార్థంతో భూమి 5 సెకండ్ల దాకా కంపించింది. ఈ నేపథ్యంలో భూ ప్రకంపనలకు గల కారణాలపై ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు స్పందించారు. భూకంప తీవ్రత 6 వరకు ఎలాంటి ప్రమాదం లేదని ఎన్‌జీఆర్ ఐ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కామన్ అని చెప్పారు. మళ్లీ భూ ప్రకంపలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు.

# కాంగ్రెస్ సర్కార్ వచ్చాక నిర్వీర్యం అయ్యే దిశగా గురుకుల పాఠశాలలు

## - అధ్వానంగా తయారైన గురుకుల హాస్టల్లు

(ప్రజాభూమి హుస్నాబాద్)



హుస్నాబాద్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ స్కూల్ మరియు కళాశాల బెజ్జంకి గురుకుల పాఠశాల సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్వీ గురుకుల బాట సిద్దిపేట జిల్లా ఇన్చార్జి, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురామ్ స్థానిక నాయకులతో కలిసి సందర్శనకు వెళ్లారు.గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులు చాలా మంది అనారోగ్యంతో హాస్పిటల్ పాలవగా కొంతమంది ఫుడ్ పాయిజన్ వల్ల చనిపోవడం జరిగిందని,విద్యార్థులు ఎందుకు చనిపోతున్నారో గురుకులల్లో వసతులు ఏ విధంగా ఉన్నాయో,లోపాలు ఏమున్నాయో తెలుసుకోవడానికి విద్యార్థి నాయకుల బృందం గురుకుల పాఠశాలల అధ్యయనానికి వెళితే ప్రిన్సిపాల్ కలెక్టర్ పర్మిషన్ ఉంటేనే లోపలికి అనుమతిస్తామని లేదంటే అనుమతించమని గేట్ కి తాళం వేసుకొని వెళ్లగా,విద్యార్థి నాయకుల బృందం సందర్శనకు వస్తున్నారని తెలుసుకొని సమస్యలు ఎక్కడ బయట పెడతారో అని భయపడి గేటుకు తాళాలు వేసి, బిఆర్ఎస్వి విద్యార్థి నాయకుల సందర్శనను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంటున్నదని,విద్యార్థులను అడగగా సరైన వసతులు లేవని, భోజనం ఉడకడం లేదని,స్నానానికి నీళ్లు సరిపోవడంలేదని,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న ,విద్యావ్యవస్థను గాలికిదిలేయడం సరైన పద్ధతి కాదని,చలికాలం వచ్చిన ఇప్పటివరకు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు బెడ్ షీట్లు అందించకుండా,ఇబ్బంది గురి చేయడం చాలా బాధాకరమని,పేద విద్యార్థుల సంక్షేమాన్ని విస్మరించి, నాణ్యతలేని ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తూ ఎంతోమంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో హాస్పిటల్ పాలు అయ్యేలా చేస్తున్నారని ఈ ప్రభుత్వం వచ్చాక 1000 పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్ తో ఆస్పత్రులు పాలవగా,48 మంది విద్యార్థులు మరణించడం బాధాకరమని,కెసిఆర్ గురుకులాలను అభివృద్ధి చేసి సకల సదుపాయాలను కల్పించి విద్యార్థులను గొప్పగా తీర్చిదిద్దారని, రేవంత్ రెడ్డి సర్కారులు గురుకులాలు అద్వానంగా తయారయ్యి విద్యార్థుల మరణాలకు దారి తీస్తున్నాయని, ఈ మరణాలపై ప్రభుత్వంలో ఏ స్థాయిలోనూ సమీక్షలు జరగడం లేదని,విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తితే ఉరుకోబోమని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు వాహెద్ అన్వర్,బెజ్జంకి మండల బిఆర్ఎస్అధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,హుస్నాబాద్ పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు బొజ్జ హరీష్,జిల్లా నాయకులు ఎల శేఖర్ బాబు ,బెజ్జంకి మండల టిఆర్ఎస్ అధ్యక్షులు చాత వేణి మహేష్,హుస్నాబాద్ బిఆర్ఎస్వి పట్టణ నాయకులు పల్లె నవీన్ కుమార్,బత్తుల జగ్జీవన్ ,కనగండ్ల అజయ్, కందుకూరి సతీష్ ,సైఫొద్దీన్,మాంకాల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు తుది జాబితా డిసెంబర్ 30 న విడుదల..

### - ఎస్.రాజేశ్వర్,వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి..



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

బుధవారం మద్యాన్నం 3.00 గంటలకు వేములవాడ అర్బన్ తహశీల్దార్ కార్యాలయంలో వేములవాడ నియోజకవర్గం అఖిలపక్ష రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్.రాజేశ్వర్ వేములవాడ ఆర్డీఓ సమావేశాన్ని నిర్వహించినారు.ఇట్టి సమావేశం లో ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రుల, టీచర్స్ ఓటరు నమోదు గడువు ఈ నెల 9 న ముగిస్తుందని, ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటరుగా నమోదైన వారి తుది జాబితా ఈనెల 30 న ప్రకటించబడునన్నారు.హర్హులైన పట్టభద్రులు మరియు టీచర్స్ తప్పని సరిగా ఓటు నమోదు చేసుకొని, ఓటు హక్కును వినియోగించుకోవాలని పట్టభద్రులను,టీచర్స్ ను ఆర్డీఓ కోరారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ డిసెంబర్ 26 వరకు ఓటరు నమోదు కార్యక్రమం యధావిధిగా జరుగునన్నారు.ఫామ్ 6,7,8, ల ద్వార ఓటరుగా నమోదు, చేర్పులు, మార్పులు చేసుకోవచ్చు నన్నారు.

## వేములవాడ లో మాజీ గవర్నర్ రోశయ్య వర్ధంతి




ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ పట్టణంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య సేవాదళ్ ఆధ్వర్యంలో మాజీ గవర్నర్ కీర్తిశేషులు కొనిజేటి రోశయ్య వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొమ్మ నటరాజ్ రోశయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు వారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు ముఖ్య మంత్రి గా మరియు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు గవర్నర్గా చేసిన సేవలను గుర్తు చేస్తూ వారు గొప్ప నేత అని వారి సేవలు చరిత్రలో నిలిచిపోయేలా ఉన్నాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా ప్రతినిధి దొంతుల రమేష్ మరియు జిల్లా ఆర్యవైశ్య సంఘం కోశాధికారి చీకోటి నాగ రాజు తదితరులు పాల్గొన్నారు .

## ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం

ప్రజాభూమి ప్రతినిధి
వేములవాడ రూరల్



వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన ఎడపల్లి స్వామి అనే వ్యక్తిఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్నాడు.ఆ తరుణంలో ముగ్గురు వ్యక్తులు ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి అతని వద్ద డబ్బులు తీసుకొని ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేసినందుకు గాను ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్కి తరలించినట్టు రూరల్ ఎస్ఐమారుతీ తెలిపారు.ప్రజలు, ముఖ్యంగా నిరుద్యోగులు అప్రమత్తంగా ఉండాలని సీఐ శ్రీనివాస్ సూచిస్తున్నారు

## కుటుంబ నియంత్రణ వారోత్సవాలు విజయవంతం

ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వైద్య శాఖ ఉత్తర్వుల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో జిల్లా వైద్యాధికారి డా. వసంత రావు,డి సి ఎస్ హెచ్ డా.పెంచలయ్య ల ఆధ్వర్యంలో మగవారికి కోతకుట్టు లేని కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వారంరోజుల పాటు వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో చేయడం జరిగింది.మొత్తం 153 ఆపరేషన్లు చేసారు.ఇందులో డా.పెంచలయ్య, డా.వసంతరావు, డా.రమేష్,డా. రవీందర్ లు పాలు పంచుకున్నారు. పి హెచ్ సి వైద్యులు డా.దివ్యశ్రీ,డా.సంపత్, డా.రేఖ,డా. శరణ్య,డా.అనిత,డా. రేణు ప్రియ, డా. వేణు మాధవ్ మరియు డా.వేణు గోపాల్ రెడ్డిలు వివిధ గ్రామాల నుండి ఏ ఎన్ ఎంలు ఆశాల ద్వారా ఈ శిబిరానికి వ్యక్తులను తరలించారు.తొలి రోజు ఈ కార్యక్రమాన్ని ఎం ఎల్ ఎ మరియు విప్ శ్రీ ఆది శ్రీనివాస్ గారు ప్రారంభించారు.రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ శిబిరాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్ర స్థానంలో నిలిచింది.ఇట్టి కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన జిల్లా కలెక్టరు శ్రీ సందీప్ కుమార్ మరియు ప్రాంతీయ ఆసుపత్రి డాక్టర్లు,సిబ్బంది మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది కి సూపెరిండెంట్ డా.పెంచలయ్య కృతజ్ఞతలు తెలియజేసారు.

## 4వ రోజు రాజన్న ఆలయంలో పూజలు


ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ



రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన దినోత్సవాలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్ర శ్రేయస్సును ఆకాంక్షిస్తూ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సంకల్పిస్తూ.. వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం మహా రుద్ర యాగం, చండీ హెూమం, కోడె పూజ, రుద్రాభిషేకం చేసినట్లు వేములవాడ రాజన్న ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఏళ్ల బాల్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్



ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి అంద చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతపది సంవత్సరాల కాలంలో ఎన్నడు లేని విధంగా ప్రజా ఆరోగ్యం పై పెద్ద ఎత్తున కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు.ఈ రోజు దాదాపు 45 చెక్కుల పంపిణీ చేసి పేద మధ్య తరగతి ప్రజలకు దాదాపు 22 లక్షల రూపాయల వరకు లబ్ధి చేకూరిందని అన్నారు.కాంగ్రెస్ పార్టీ



ప్రజా ప్రభుత్వ పాలనలో గత సంవత్సర కాలంలో ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 800 కోట్ల రూపాయలకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా పేద ప్రజలకు లబ్ధి చేకూర్చడం జరిగిందని అన్నారు.ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజా ప్రభుత్వం పేద మధ్యతరగతి మరియు సకల జనులకు న్యాయం చేకూరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జెల రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు,మాజీ ఎంపిటిసిలు, ఎస్సీ,బిసి సెల్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు,ఎన్ ఎస్ యూ ఐ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం వడ్లూర్ గ్రామ నూతన కార్యవర్గం




(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

బెజ్జంకి మండలంలోని వడ్లూరు గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షునిగా జంగపెల్లి పోచయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఈ నియామకం చేపట్టారు.ఉపాధ్యక్షులుగా బెజ్జంకి రమేష్,ప్రధాన కార్యదర్శి బెజ్జంకి అనిల్,కోశాధికారి మంకాల రవీందర్,సంయుక్త కార్యదర్శి మాంకాల రాజ్ కుమార్ ,కార్యవర్గ సభ్యులుగా రాగటి మహేందర్, కొమ్మ అజయ్ ,మంకాల రంజిత్ ,కొమ్ము అరుణ్ ,బెజ్జంకి శివాజీ దత్, మిట్టపల్లి మహేందర్,రాగటి రాజు,బెజ్జంకి అనిల్ ,మిట్టపల్లి శ్రీనివాస్,మాంకాల స్వామి, సలహాదారులుగా మిట్టపెల్లి భూపతి లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి కిష్టయ్య,మాంకాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ఉపాధ్యాయులకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం



(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

ప్రాథమిక పాఠశాల బెజ్జంకి పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయురాలుగా పనిచేసిన ధనలక్ష్మి, బస్వాపూర్ పాఠశాలకు బదిలీపై వెళ్లినందున ఉపాధ్యాయులు,మధ్యాహ్న భోజన కార్మికులు,విద్యార్థిని విద్యార్థులు మెమెంటో,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ప్రమోషన్ పై వచ్చిన ప్రధానోపాధ్యాయులు వడ్ల కొండ శ్రీనివాస్,బదిలీపై వచ్చిన ఉపాధ్యాయురాలు మంజులలను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల గుణాత్మక విద్యకు,బడి ఈడు పిల్లలందని బడిలో చేర్పించుటకు,నాణ్యమైన విద్యను అందించుటకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు నారోజు శంకరాచారి,శ్రీవిద్య, మంజుల, సంతోష,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇథనాల్ ఫ్యాక్టరీతో జనజీవనం చిన్నాభిన్నం కానున్న దాచారం తోటపల్లి గ్రామాలు..

### - బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కనగండ్ల తిరుపతి

(ప్రజాభూమి బెజ్జంకి)



బెజ్జంకి మండలంలోని తిమ్మాయపల్లి, గుగ్గిళ్ళ నరసింహులపల్లి, పోతారం గ్రామాలలో చేపట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీ ద్వారా చుట్టూ ఐదు కిలోమీటర్ల వృత్తంతో వ్యవసాయ భూములు మరియు వాయు కాలుష్యం ఏర్పడే అవకాశం ఉంది, ఇట్టి గ్రామాల కంటే ఎక్కువ దాచారం మరియు తోటపల్లి ప్రజలకే ఎక్కువ ఇబ్బంది కలిగే అవకాశం ఉంది ఎందుకంటే ఈ ఇథనాల్ ఫ్యాక్టరీ ద్వారా వచ్చే వ్యర్థాలు ఏవైతే ఉన్నాయో కాలువల ద్వారా తోటపల్లి రిజర్వాయర్ లో కలిసే అవకాశం ఉందని,దాని ద్వారా జల కాలుష్యం ఏర్పడి రిజర్వాయర్ ఆన్లైన్ రిజర్వాయర్ కాబట్టి హుస్నాబాద్ నియోజకవర్గంలోని గౌరెల్లి గండేపల్లి ప్రాజెక్టులోకి మత్తడి ద్వారా కరీంనగర్ ఎల్ఎండి డ్యాం లోకి కాల్వ బ్యాక్ సైడ్ వాటర్ మిడ్ మానేరు వరకు నీరు వ్యాప్తి చెంది,జీవరాసులు మానవ మనుగడ అస్తవ్యస్తంగా మారే అవకాశం ఉందని,ఎన్నికల సమయంలో గుగ్గిళ్ళ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీని రద్దు చేస్తామని వాగ్దానం చేసిన దృష్ట్యా ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దు పరచి పది నుంచి 12 గ్రామాలను కాపాడాల్సిందిగా కోరుతున్నామని,నిర్మల్ లో ఇథనాల్ ఫ్యాక్టరీని అన్ని రకాలుగా ఎంక్వయిరీ చేసి అనుమతులు రద్దు చేయగా,దీనిని కూడా రద్దు చేయాలని కోరారు.

## పేపర్‌ప్లేట్ మ్యానుఫ్యాక్టరింగ్ యూనిట్‌ను ప్రారంభించిన ప్రభుత్వ విప్

ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ



వేములవాడ పట్టణంలో బై పాస్ రోడ్డులో పేపర్ ప్లేట్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.మారటి తిరుపతి అనే దివ్యాంగుడు ఒక పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఆలోచనతోనే తన కాళ్ళ మీద తను ఉండాలని నేడు పేపర్ ప్లేట్ల ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం జరిగింది.ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రెండు లక్షలకు 1,40,000 సబ్సిడీపై లోన్ తీసుకోని పేపర్ ప్లేట్ల తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయడం జరిగింది.దివ్యాంగుడనే ఆలోచన రాకుండా మరొకరికి ఉపాధి కల్పిస్తూ తన కాల మీద తాను నిలబడడం జరిగింది.దివ్యాంగుడనే ఆలోచన మనసులో పెట్టుకోకుండా ఒక ఆలోచనతోనే ప్రభుత్వమిచ్చే ప్రోత్సాహకాలు అందిపుచ్చుకొని ముందుకు పోవాలి ప్రజా ప్రభుత్వం సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకల్లో భాగంగా ఈరోజు ఈ ప్రారంభించి చేసుకోవడం చాలా సంతోషదాయకం.యువత పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతూ ఉద్యోగం సాధించని తరుణంలో స్వయం ఉపాధిలో ముందుకు పోవాలి.ఎస్టి ఎస్సి బీసీలకు ఆయా సంక్షేమ శాఖల ద్వారా రుణాలు అందించే ప్రక్రియ ప్రభుత్వం చేపడుతుంది ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది.ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి మహిళలకు పావలా కె రుణాలు మంజూరు చేయడం జరిగింది.ఇందిర మహిళ శక్తి పథకాన్ని వినియోగించుకొని వివిధ చిరు పరిశ్రమలు స్థాపించి ముందుకు పోతున్నారు.మొన్నటి రోజున కలెక్టర్ కార్యాలయంలో మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించుకోవడం జరిగింది.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ట్రాన్స్ జెండర్లకు దివ్యాంగులకు దేశంలో ఎక్కలు లేనివిధంగా ఒక పెట్రోల్ బంకును త్వరలోనే ప్రారంభం చేసుకోవడం జరుగుతుంది.దివ్యాంగులకు ప్రోత్సాహకం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది.ఇప్పటికే యువతకు 55 వేల ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది నేడు పెద్దపల్లిలో మరో తొమ్మిది వేల ఉద్యోగాలు ఇవ్వడం జరుగుతుంది.యువత ముందుకు వస్తే స్వయం ఉపాధిలో రుణాలు మంజూరు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది..

# కాంగ్రెస్ గ్యారంటీల గారిడి

- 6 అబద్ధాలు,66 మోసాలు
- బిజెపి మండల అధ్యక్షుడు కొలిపాక రాజు



(ప్రజాభూమిప్రతినిధి బెజ్జంకి)

అన్ని వర్గాల ప్రజలను మభ్యపెట్టుకుంటు కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్ గ్యారంటీలను, దొంగ హామీలని తెలియజేస్తూ మానకొండూర్ నియోజకవర్గ కేంద్రంలో గురువారం నిర్వహించే బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలనీ బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కొలిపాక రాజు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా, రైతు కూలీలకు ఇచ్చే భృతి మాయ మాటలే అన్నారు. రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో జరగలేదని,వరి బోనస్ పై బోగస్ మాటలని,మహాలక్ష్మి పేరుతో అడబిడ్డలకు ప్రతినెల 2500రూ ఇస్తామని మోసం చేశారన్నారు. రూ.500కే సిలిండర్ రాయితీ అని చికట్లు నింపిన గృహజ్యోతి అందరికి అంద డం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన నిరుపేద ప్రజానీకాన్ని సాధ్యం కానీ హామీలతో మోసం చేసి గద్దెనెక్కింది. తెలంగాణ యువ వికాసం పేరుతొ 5 లక్షల విద్య భరోసా కార్డులు ఇస్తామని చెప్పి విద్యార్థులని మోసం చేశారన్నారు.చెయూత పేరుతొ ఎంతో మంది వృద్దులు, వితంతువుల పింఛన్లు అందజేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు .గురువారం రోజున మద్యాహ్నం 12 గంటలకు మానకొండూర్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు, రైతులు,నిరుద్యోగులు,యువకులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

# గామ ఫౌండేషన్ వారి ఆర్థిక భరోసా



ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర:

గామ ఫౌండేషన్ సీఈవో దుర్గా ప్రసాద్ గారి ఆదేశాల మెరకు గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకి ఆర్థిక భరోసా కింద కుటుంబానికి 1000 రూపాయలు చొప్పున అందించినట్లు ప్రాజెక్టు డైరెక్టర్ తెలిపారు. గంగాధర మండలంలోని నారాయణపూర్, మల్లాపూర్ గ్రామాలలో బుదవారం రోజున గామా ఫౌండేషన్ ప్రాజెక్ట్ డెరైక్టర్ జోగు (నర్సయ్య)పౌలు,చొప్పదండి ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్ ఆధ్వర్యం లో 30 కుటుంబాలకి ఒక్కో కుటుంబానికి 1000 రూపాయలు చొప్పున 30000 రూపాయలు ఆర్థిక భరోసా లో భాగంగా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు %MCO% గజ్జెల సతీష్, MCO అఖిల్, %MCO% అనిల్,%MCO% గంగాధర్, చిరంజీవి మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు

# భర్త ఇంటి ముందు భార్య బైటాయింపు...

- తన భర్తను తనకు అప్పగించాలంటూ వేడుకోలు..
- శిరీషకు మద్దతుగా నిలిచిన మహిళలు..



ప్రజాభూమి ప్రతినిధి, సైదాపూర్:

తన భర్తను తనకు అప్పగించి తనకు న్యాయం చేయాలని వేడుకుంటూ భర్త ఇంటి ముందు భార్య బైటాయించిన ఘటన కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ గ్రామంలో గురువారం చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కట్ల శిరీషను సైదాపూర్ మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన అంబాల శ్రీనివాస్ అనే యువకుడు ప్రేమించి వెంటపడి వివాహం చేసుకున్నారు.వివాహం అయినప్ప టినుండి శిరీషను అదనపు వరకట్నం తీసుకురావాలంటూ భర్త శ్రీనివాస్, అత్తమామ లు,బంధువులు తీవ్ర ఒత్తిడి తేవడం ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందన్నారు. తాను కట్నం తేకపోవడం వల్లే తన భర్తను మరో అమ్మాయికి ఇచ్చి వివాహం చేశారని మహిళ రోధించారు. తన భర్త ఎక్కడున్న తీసుకువచ్చి తనకు అప్పగించి న్యాయం చేయాలని,తన భర్త ను తనకు అప్పగించేంతవరకు తాను ఇక్కడి నుండి కదిలే ప్రసక్తి లేదని భీష్మించుకొని ఇంటి ముందు బైటాయించారు.ఇంటి ముందు బైటాయించిన శిరీషకు పెద్ద ఎత్తున మహిళలు వచ్చి సంఘీభావం పలికారు. తన భర్తకు మరో యువతిని ఇచ్చి వివాహం చేసి తన భవిష్యత్తును అంధకారంలోకి నెట్టారని శిరీష ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తనకు న్యాయంజరిగేలా అధికారులు పోలీసులు న్యాయం చేయాలని బాధిత మహిళా శిరీష కోరుతున్నారు. తనకు జరిగిన అన్యాయం మరొక యువతికి జరగవద్దని వారు వేడుకున్నారు.

# ధర్మ సమాజ్ పార్టీ రిలే నిరాహార దీక్షలు

- విద్యా వైద్యం ఉపాధి రంగాలకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యం ఇవ్వాలి
- సంఘీభావం తెలిపిన దళి-త బహుజన బీసీ సంఘాలు

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్




విద్యా వైద్యం ఉపాధి రంగాలకు బడ్జెట్లో అధిక ప్రాధాన్యం ఇవ్వాలని డిఎస్పి జిల్లా అధ్యక్షుడు తాళ్ల నరేష్ డిమాండ్ చేశారు. ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో 5 రోజుల రిలే దీక్షలు బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రారంభించారు. డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ ఈబీసీ పేద ప్రజలందరికీ విద్యా వైద్యం ఉపాధి ఇల్లు భూమి అనే ఐదు డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత నెల 18 నాడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కి విజ్ఞాపన పత్రం అందజేశామని, అయినప్పటికీ ఇంతవరకు ఎలాంటి స్పందన రానందున ఈ ఐదు రోజుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించినట్లు తెలిపారు. రాష్ట్ర బడ్జెట్లో 25% విద్యారంగానికి, 25% వైద్యా రంగానికి, 25% ఉపాధి రంగానికి నిధులు కేటాయించాలని ఈ దీక్షలకు దళిత, బహుజన, బీసీ సంఘాలు సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. అనంతరం దళిత బహుజన బీసీ సంఘాలు నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుమీద పేదలను వంచించకుండా...విద్యా వైద్యం ఉపాధి రంగాలకు అధిక ప్రాధానమిచ్చినప్పుడు మాత్రమే బడుగు బలహీన అనగారిన వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రవి, కోశాధికారి బాబు, బహుజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కన్నం లక్ష్మణ్, దళిత లిబరేషన్ ఫ్రంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్వాడి సుదర్శన్, నాగెల్ల బాబురావు జాతీయ మస్టిన్ హక్కుల పోరాట సమితి సభ్యులు, సిహెచ్ రమణ చారి తెలంగాణ సాహితీ జిల్లా అధ్యక్షులు, మేడ గోని బుచ్చయ్య గౌడ్ రాష్ట్ర గౌడ సంఘం నాయకులు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రణాళికాబద్ధంగా 'అంగారిక' అభివృద్ధి

- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



అంగారిక టౌన్ షిప్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పరుస్తామని మానకొండూరు శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం తిమ్మా పూర్ మండలం రామకృష్ణ కాలనీలోని అంగారిక టౌన్షిప్‌లో సుడా నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆయన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి లతో కలిసి శంకు స్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ అంగారిక టౌన్షిప్ పనులను వేగవంతం చేస్తున్నామని, ఇళ్ల నిర్మాణాలకు అనువుగా టౌన్‌షిప్‌లో అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగారిక టౌన్షిప్ ను ఏ మాత్రం పట్టించుకోలేదని, గత ప్రభుత్వ నిర్వాకం వల్లనే అంగారిక అభివృద్ధికి నోచు కోలేదన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అంగారిక టౌన్షిప్ అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అభివృద్ధిలో అంగారికను ఆదర్శంగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ చాహెల్ బాజ్ పాయ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి అలువాల కుమార్, మాచర్ల అంజయ్య, గవ్వ రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కొత్త తిరుపతిరెడ్డి, బుదారపుశ్రీనివాస్,రావు సంపత్ రెడ్డి, మాచర్ల శ్రీనివాస్, పోలు రాము, రమేష్, ఆశిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.



# వాగేశ్వారి కళాశాలలో ఎల్ఈడీ బల్బ్ వర్కషాప్ నిర్వహించిన ఈఈఈ విద్యార్థులు

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లోని వగేశ్వరి యంత్ర కళాశాలలో గల ఈ ఈ ఈ విభాగానికి చెందిన విద్యార్థులు పవర్ క్లబ్ ఆధ్వర్యంలో "వోల్టీపై 2 కే 24" అనే పేరుతో రెండు రోజుల నేషనల్ లెవెల్ టెక్నికల్ సింపో సిఎమ్ ను కళాశాల ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్ రెడ్డి బుధవారం ప్రారంభించారు మొదటి రోజులో భాగంగా ఎల్ ఈ డీ వర్క్ షాప్ నిర్వహించ బడింది ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులకు వైజ్ఞానిక తపస్వి మల్లేశం ఎల్ ఈ డి ఆవశ్యకతను విద్యుత్ బల్బ్ తయారు చేయు విదానాన్ని తెలియ జేశారు అనంతరం విద్యార్థులు స్వయంగా ఎల్ఈడి బల్బును తయారుచేశారు వీటితోపాటు టెక్నికల్ ఈవెంట్స్‌లో పి పి టి ప్రజెంటేషన్,విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు ఎక్స్పో ను ప్రదర్శించి వివరించారు, టెక్నో వాయిస్,టెక్నికల్ క్విజ్,పోస్టర్ ప్రాసెంటేషన్ వంటి కార్యక్రమాలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పోటీ పడ్డారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థిని విద్యార్థులు ఫ్లాష్ మాబ్ ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్యదర్శి డి శ్రీనివాస్ రెడ్డి,కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,కన్వీనర్ కే.చంద్రమౌళి, కో - కన్వీనర్ కే.రమేష్,ఫ్యాకల్టీ కో - ఆర్డినెటర్స్ మరియు విద్యార్థి,విద్యార్థులు పాల్గొన్నారు



# బెజ్జంకి మండలంలో స్వల్ప భూకంపం



(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

మండలంలో పలు చోట్ల బుధవారం ఉదయం 07:26 నిమిషాలకు 2 నుండి 3 సెకన్ల పాటు భూమి కంపించింది.మండలంలోని పలు గ్రామాల్లో స్వల్పంగా భూమి కంపించినట్టు పలువురు తెలిపారు.స్లాబ్ పై పెచ్చులు ఉడాయి,ఇండ్లల్లోని తలుపుల శబ్దాలు,బీరువాలు,సోఫాలు,కుర్చీలు స్వల్పంగా సామాగ్రి పడిపోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

# గురు స్వామికి ఘన స్వాగతం పలికిన స్వాములు



(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

శబరిమల అయ్యప్ప స్వామి దర్శనానికి మహా పాదయా త్రగా బయలుదేరి దాదాపు 42రోజులలో అయ్యప్ప స్వామిని దర్శించుకుని తిరిగి స్వగ్రామానికి విచ్చేసిన సందర్భంగా కామల్ల ఎల్లయ్య గురుస్వామి బృందం సభ్యులను ఎలుక దేవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో గంగా రమేష్ స్వామి,కామల్ల శ్రీనివాస్ స్వామి,కామాల్ల హరిశ్‌స్వామి స్వాములను మంగళహారతులతో మల్లె పూలుచల్లి శాలువాలతో అయ్యప్ప స్వాములను ఘనంగా సన్మానించి,శరణు ఘోషతో స్వాగతం పలికారు.

# వైభవంగా ముగిసిన ప్రపంచ దివ్యంగుల దినోత్సవం






ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని భవిత కేంద్రం తిమ్మాపూర్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి ఆంజనేయులు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఐ ఈ ఆర్ పి ల కృషినీ అభినందించారు, తల్లి దండ్రులనీ భవిత కేంద్రం యొక్క సేవల్ని అడిగి తెలుసుకున్నారు అనంతరం మండల విద్యాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పిల్లలకి సేవ చేస్తే దైవానికి సేవ చేసినట్లు అని అన్నారు అంతకు ముందు ఆటల పోటీలో గెలుపొందినవారికి బహుమతులను ప్రదానం చేశారు,ఉదయం కాలనీ లో అవగాహన ర్యాలిని నిర్వహించారు ఇట్టి కార్యక్రమానికి బహుమతులు మరియు అన్నప్రశావన్ని లయన్స్ క్లబ్ వారు అందించారు అని తెలిపారు ఐ ఈ ఆర్ పి రాపర్తి గణేష్ మాట్లాడుతూ భవిత ద్వారా అందించే వివిధ కార్యక్రమాల్ని వివరించారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సంతోష్ రెడ్డి,వెంకటేశ్వర్లు,స్పెషల్ ఎడుకేటర్ సుజాత, సీ ఆర్ పీ,ఉపాధ్యాయులు,దివ్యంగా పిల్లలు పాల్గొన్నారు...

# ఐసీఎంలో చట్టబద్ధమైన,పక్షిక న్యాయపరమైన విధులపై సదస్సు..

ప్రజాభూమి ప్రతినిధి, హైదరాబాద్ :




ఐసిఎం,భారత ప్రభుత్వం ఆవరణలో జరిగిన ఒకరోజుసదస్సులో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సహకార జిల్లా అధికారు లు,జిల్లా సహకార ఆడిట్ ఆఫీసర్స్ హాజరైనట్లు డాక్టర్ ఎస్ఎల్ఎన్ టి, వర్క్ షాప్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ తెలిపారు.దీప ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని హైకోర్టు సీనియర్ అడ్వకేట్ రాజేశ్వరరావు ప్రారంభించినట్లు శ్రీనివాస్ పేర్కొన్నారు.ఈ ఒకరోజు రాష్ట్ర స్థాయి సదస్సుని సహకార శాఖ ఆదేశాలకు అనుగుణంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ గణేషన్ ఐసి ఎం డైరెక్టర్ చెప్పారని,ఈ రాష్ట్ర సదస్సులో బి.ఎస్ తా జ్ జీవన్ కుమా ర్ కోఆపరేటివ్ ట్రిబ్యునల్ జిల్లా న్యాయమూర్తి రిటైర్డ్ రాజేశ్వర రావు సీనియర్ న్యాయవాది తెలంగాణ హైకోర్టు,ఎమ్వెం.కట్ దివాకర్ సీని యర్ న్యాయవాది తెలంగాణ హైకోర్టు వక్తలుగా హాజరైనట్లు తెలిపారు .లీగల్ శిక్షణలు, ప్రత్యేక లీగల్ సెల్స్, రికార్డులను బలోపేతం చేయ డం,డాక్యుమెంటేషన్, సమయపాలనకు కట్టుబడి ఉండటం,ఆవర్తన సమీక్ష , జవాబుదారీ విధానం వంటి అంశాలు పటిష్ట వంతం చేయా లని వక్తలు సూచించారు.డాక్టర్ శ్రీనివాస్ వర్క్‌షాప్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ రాష్ట్ర హైకోర్టుకి సంబంధించిన న్యాయవాదులు, రిటైర్డ్ జడ్జెస్ పాల్గొన్నారని, సహకార చట్ట పరమైన, న్యాయ పరమైన వివిధ కీలక అంశాల పై సమగ్ర మైన చర్చలు జరిగినట్లు,అధికారులు అడిగి న క్షేత్ర స్థాయిలో ఉన్న,ఎదురవుతున్న సమస్య ల పై న్యాయ పరమైన పరిష్కార మార్గాలను న్యాయవాదులు వివరించడం జరిగిందని డాక్టర్ యస్.ఎల్.ఎన్.టి శ్రీనివాస్ చెప్పారు. కార్యక్రమంలో శ్రీ జి శ్రీనివాస రావు అడిషనల్ రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ముఖ్యఅతిథి కీలోకోపన్యాసం చేస్తూ సహకార సంఘముల పటిష్టతలో సుపరిపాలన జవాబుదారీతనం కీలకమని మరీ ముఖ్యంగా చట్టబద్ధమైన మరియు పాక్షిక న్యాయపరమైన విధుల్లో పూర్తి అవగాహన, అధికారుల సమర్థత చాలా కీలకమని అన్నారు.

## ప్రొఫెసర్ గడ్డం రామ్ రెడ్డి రూపొందించిన

# దూర విద్యా విధానం సేవలు మరువలేనివి

- ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్



అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ మాజీ ఉపసంచాలకులు ప్రొఫెసర్ గడ్డం రాంరెడ్డి విద్యా రంగానికి ఒక మార్గదర్శి అని ఆయన చేసిన కృషి వల్ల భారత దేశంలోని విద్యా వ్యవస్థ ఒక కొత్త నాందికి పురుడు పోసుకుంది అని వారి సేవలు మరువలేనివని ఆర్ బి వి ఆర్ ఆర్ రెడ్డి సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి అన్నారు. కరీంనగర్ లోని ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ ఎదురుగా గల ప్రొఫెసర్ గడ్డం రామ్ రెడ్డి విగ్రహానికి 95వ జయంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో ఆర్ బి వి ఆర్ ఆర్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బండ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ గడ్డం రామ్ రెడ్డి ఒక గొప్ప వ్యక్తి విద్యా చరిత్రలో చీకటిని తొలగించి జ్ఞాన దీపాలు వెలిగించిన ఆయనను జయంతి సందర్భంగా స్మరించుకోవడం గర్వకారణం అన్నారు. ఆయన సేవలు మనకు మనోస్థైర్యాన్ని ప్రేరణను అందించేలా ఉన్నాయని అన్నారు. దూర విద్యా విధానం వల్ల గ్రామీణ పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు కూడా ఉన్నత విద్యను సులభంగా పొందగలుగుతున్నారని తద్వారా ఉద్యోగాలు సాధించగలుగుతున్నారని అన్నారు. ఆయన నైపుణ్యం విద్యారంగంలో శ్రమకు గుర్తింపుగా ఆయన యునెస్కో వంటి అంతర్జాతీయ సంస్థల నుండి ప్రశంసలు పొందారని బండ గోపాల్ రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి తన ప్రయాణాన్ని ప్రారంభించి ఉన్నతమైన స్థాయికి ఎదిగిన గడ్డం రామ్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలిచారని బండ గోపాల్ రెడ్డి అన్నారు. ప్రతి ఒక్కరూ గడ్డం రామ్ రెడ్డి చూపించిన దారిలో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. వారి ఆలోచనలు మనకు ఒక విజన్ను ఇస్తాయని స్ఫూర్తిని కలిగిస్తాయని బండ గోపాల్ రెడ్డి అన్నారు. గడ్డం రామ్ రెడ్డి మార్గదర్శకత్వం ద్వారా మన సమాజాన్ని ఉత్తమ విద్యా సమాజంగా తీర్చిదిద్దుకోవాల్సిన అవసరం మన అందరి పైన ఉందని అన్నారు. వారిని స్మరించుకోవడమే కాకుండా వారి సిద్ధాంతాలను సమాజంలో అమలు చేస్తూ మన దేశానికి కొత్త భవిష్యత్తును సృష్టించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బండ గోపాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డి ఐక్యవేదిక అసోసియేట్ అధ్యక్షులు భూ భూంపల్లి రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి, ఆర్బివిఆర్ఆర్ కోశాధికారి కాసర్ల మధుకర్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు పెండ్యాల కేశవరెడ్డి, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ నల్ల సుదర్శన్ రెడ్డి, ద్యావ భాస్కర్ రెడ్డి, గన్ను మహేశ్వర్ రెడ్డి, వేముల సుదర్శన్ రెడ్డి, రేకులపల్లి రవీందర్ రెడ్డి, బి రెడ్డి కరుణాకర్ రెడ్డి, కోస్న వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వోడ్నాల యగ్నేష్ ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి, గంగాధర :

చొప్పదండి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వోడ్నాల యగ్నేష్ ఎన్నికయ్యారు. బుధవారం తనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికైన వోడ్నాల యగ్నేష్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తాము అనుకున్న నాయకుడు గెలిచినందుకు గంగాధర లో ఉన్న యువత సంబరాలు చేసుకున్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

- ముస్తాబాద్ ఎస్సై చిందం గణేష్



ప్రజాభూమి ప్రతినిధి ముస్తాబాద్

ముస్తాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రాత్రి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ని పట్టుకొని ట్రాక్టర్ ఓనర్, డ్రైవర్ అయినా రమావత్ రాజు, రమావత్ అరుణ్ లను అరెస్టు చేసి రిమాండ్ కి పంపినామని ముస్తాబాద్ ఎస్సై చిందం గణేష్ తెలిపారు. ఎవరైనా ఇసుక దొంగతనం, అక్రమ రవాణా చేసినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఎవరికైనా ఇట్టి అక్రమ ఇసుక రవాణా గురించి తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం అందించగలరని ఎస్సై గణేష్ తెలిపారు.

## పోటీ పరీక్షల ఆశావాహులకు విఎన్ఆర్ చేయూత

- %B.ed, D.ed% అభ్యర్థులకోసం టెట్ ఉచిత కోచింగ్
- టిఎన్జిఓ ఫంక్షన్ హాల్లో ఘనంగా ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి.

ప్రజాభూమి ప్రతినిధి, కరీంనగర్



విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న బిఈడీ, డీ ఈడ్ అభ్యర్థులకు ఉచిత టెట్ కోచింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేంద్రరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్లో ఈ కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ఘనంగా నరేందర్ రెడ్డి ప్రారంభించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు బాసటగా నిలిచేందుకు విఎన్ఆర్ క్లాసెస్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహిస్తుమని .. ఈరోజు



నుండి 30 రోజుల పాటు ఉదయం 9 గంట ల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిపుణులైన అధ్యా పకులచే శిక్షణ తరగతులను నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు.. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వి నియోగం చేసుకోవాలనికోరారు.. పట్ట భద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని ఉమ్మడి కరీంనగర్, నిజా మాబాద్, మెదక్, ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించానని.. పర్యటనలో భాగంగా చాలా మంది నిరుద్యోగులు వారి సమస్యలను తన దృష్టి కి తీసుకు వచ్చారని.. వారి అభ్యర్థన మేరకు.. ఉచితంగా అల్ఫోర్స్ ఈ క్లాస్ యాప్ ను అందజేయగా అందులో ఇప్పటికే 50వేల మంది అభ్యర్థులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. అందులో 56 పోటీ పరీక్షలకు సంబంధించి స్టడీ మెటీరియల్ ఉంచినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమం లో కిడ్స్ ట్యుటోరియల్ నిర్వాహకులు సత్యం,టీచర్స్ అకాడమీ నిర్వాహకుడు చందు, రాచమల్ల రాజు, కేశిపెద్ది శ్రీధర్ రాజు, దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ కార్యాలయంలో ఈ ఎన్ సి సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్



ఎల్ఎండి రిజర్వాయర్ నుంచి కాకతీయ కాలువ ద్వారా చివరి ఆయకట్టుకు సాగు నీరందిస్తామని ఈ ఎన్ సీ శంకర్ ఎస్ఆర్ఎస్పీ ఇరిగేషన్ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం నిర్వహించా రు అనంతరం ఆయన మాట్లాడుతూ జనవరి నుంచి మార్చి వరకు ఎల్ఎండి రిజర్వాయర్ నుండి కాకతీ య కెనాల్ ద్వారా నీటిని దిగువకు విడుదల చేయ నున్నట్లు తెలిపారు రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని ఆరుతడి పంటల పై దృష్టి సారించాలని అన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు లష్కర్ ఉద్యోగాల్లో స్థానికులకే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈ ఎన్ సీ రాధాకృష్ణ,క్యాంప్ ఈ ఈ నాగభూషణం,అశోక్,విరాట్,తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వం వైఫల్యాలపై వైసీపీ పోరుబాట

- కార్యాచరణ ప్రకటించిన వైఎస్ జగన్
- రైతుల సమస్యలు, కరెంట్ ఛార్జీలపై పోరుబాట
- జనవరి 3న ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలు
- డిసెంబర్ 11న రైతు సమస్యలపై ర్యాలీలు
- కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు అందజేత
- ఆరు నెలల పాలనలో అన్నింటా విఫలమైన ప్రభుత్వం
- మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపణ
- తాడేపల్లి వైసీపీకార్యాలయంలో నాయకులతో సమావేశం

అమరావతి: ప్రజాభూమి



ఏపీలోని కూటమి ప్రభుత్వంపై వైసీపీ పోరాటానికి సిద్ధమైంది. ఆరు నెలల పాలనతో కూటమి సర్కార్ అన్ని విభాగాలలో వైఫల్యం చెందిందన్న ఏపీ మాజీ సీఎం, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైసీపీ పోరుబాట కార్యాచరణను ప్రకటించారు. తాడేపల్లిలోని వైసీపీ ప్రధాన కార్యాలయంలో వైఎస్ జగన్ పార్టీ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రధాన కార్యదర్శులు, రీజనల్ కోఆర్డినేటర్లతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ పోరుబాట కార్యాచరణ వివరాలు వెల్లడించారు. రాష్ట్రంలోని రైతుల సమస్యలు, కరెంట్ ఛార్జీలు, ఫీజు రీయింబర్స్ మెంట్?పై పోరాటం చేయాలని వైసీపీ శ్రేణులకు వైఎస్ జగన్ పిలుపునిచ్చారు. డిసెంబర్ 11న రైతు సమస్యలపై ర్యాలీలు, కలెక్టర్లకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వనున్నారు. రూ.20 వేల పెట్టుబడి సహాయం, ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని కూటమి సర్కార్ ను డిమాండ్ చేయనున్నారు. ఉచిత పంటల బీమా పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే కరెంట్ ఛార్జీలు పెంచనని హామీ ఇచ్చి.. కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు కరెంట్ ఛార్జీలు పెంచారని జగన్ ఆరోపించారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీల పెంపు తక్షణం ఉపసంహరించుకోవాలని జగన్ డిమాండ్ చేయనున్నారు. కరెంట్ ఛార్జీల పెంపు సమస్యపై సంబంధిత కార్యాలయాలకు ప్రజలతోపాటు ర్యాలీగా వెళ్లి విజ్ఞాపన పత్రాలు వైసీపీ అందించనుంది. జనవరి 3న ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలు ఇవ్వాలని విద్యార్థులతో కలిసి కలెక్టర్లకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమం

## సెంట్రల్ లైటింగ్ వేయించాలని సుడా చైర్మన్‌కు వినతి



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో బుధవారం రోజున వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేసిన సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి నీ కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాచర్ల అంజయ్య గౌడ్ అనంతరం మహాత్మ నగర్ గ్రామం నుండి రామకృష్ణ కాలనీ వరకు హైవే రోడ్డు సెంటర్ లైటింగ్ ను సుడా నిధుల నుండి మంజూరు చేసి వేయించాలని కోరారు ఈ కార్యక్రమంలో దావు సంపత్ రెడ్డి, కొమ్మెర మల్లారెడ్డి,అవుల మహేశ్చంద్ర, మాచర్ల శ్రీనివాస్,భూమయ్య,కుమార్,అనిల్,సంపత్,గణేష్, మరియూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుగా రాపోలు నవీన్

- ఘనంగా సన్మానించిన ఉపేందర్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

గన్నేరువరం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాపోలు నవీన్ ఎన్నికయ్యారు. బుధవారం విడుదలైన ఎన్నికల ఫలితాలలో రాపోలు నవీన్ 200 ఓట్ల తేడాతో విజయం సాధించారు. నవీన్ ఎన్నికతో గన్నేరువరంలో సంబరాలు మిన్నంటాయి. రాపోలు నవీన్ తో పాటు దేశారాజ్ అనిల్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా, దేశరాజు నవీన్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొమ్మెర రవీందర్ రెడ్డి , టౌన్ ప్రెసిడెంట్ చింతల శ్రీధర్ రెడ్డి లు నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ నాయకులను ఘనంగా సన్మానించారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాతంగి అనిల్, నాయకులు న్యాత జీవన్, ఏలేటి సతీష్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపూర్ మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడి ఎన్నిక







ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కర్ర మణికంఠ ఎన్నికయ్యారు అనంతరం బుధవారం తనకు నియామక పత్రాన్ని అందజేశారు ఎన్నికైన కర్ర మణికంఠ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి అనిల్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు సంతోషాన్ని వ్యక్తం చేశారు

# అసోంలో బీఫ్ బ్యాన్

- అసోం ప్రభుత్వం కీలక నిర్ణయం

అసోం, డిసెంబర్ ప్రజాభూమి

అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హెూటళ్లు, రెస్టారెంట్లు, బహిరంగ ప్రదేశాల్లో గొడ్డు మాంసం విక్రయించడాన్ని, తినడాన్ని నిషేధిస్తున్నట్లు సీఎం హిమంత బుధవారం ప్రకటించారు. 'రెస్టారెంట్లు, హెూటళ్లు, బహిరంగ ప్రదేశాల్లో గొడ్డు మాంసం విక్రయించడాన్ని, తినడాన్ని నిషేధించాలని నిర్ణయం తీసుకున్నాం' అని మీడియా సమావేశంలో సీఎం చెప్పారు.కాగా, రాష్ట్రంలో ఇప్పటికే గొడ్డు మాంసం వినియోగంపై ఆంక్షలు ఉన్నాయి. అయితే ఆ చట్టాన్ని సవరించి కొత్త నిబంధనలను చేర్చాలని రాష్ట్ర మంత్రివర్గం తాజా సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీఫ్? వ్యవహారంపై కొద్దిరోజులుగా అసోంలో అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం సాగుతోంది. ఈ నేపథ్యంలో హిమంత బిశ్వ శర్మ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కాసేపటికే కాంగ్రెస్?కు అధికార పక్షం ఓ సవాలు విసిరింది. "బీఫ్? బ్యాన్?ను కాంగ్రెస్ సమర్థించాలి. లేదంటే ఆ పార్టీ నేతలు పాకిస్థాన్? వెళ్లిపోవాలి" అని ట్వీట్ చేశారు అసోం మంత్రి పిజూష్ హజారికా.

# వృద్ధురాలికి కల్లు తాగించి బంగారు, వెండి నగలు కాజేసిన దంపతులు

- మాయమాటలు చెప్పి రూ.30 వేల నగదు, బంగారు, వెండి ఆభరణాల అపహరణ
- నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు
- వృద్ధురాలి నుంచి దొంగతనం చేసిన ఆభరణాలు, నగదు



ప్రజాభూమి మెదక్

మెదక్ జిల్లా రామాయంపేటలో ఓ వృద్ధురాలికి కల్లు తాగించి బంగారు, వెండి ఆభరణాలను కాజేసిన భార్యాభర్తలను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. రామాయంపేట సర్కిల్ పోలీసు స్టేషన్‌లో సీఐ వెంకట్ రాజు గౌడ్ మీడియా సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. గత నెల (నవంబర్) 30వ తేదిన చెల్లాపూర్ గ్రామానికి చెందిన బండ్ల నర్సవ్వ అనే వృద్ధురాలికి మాయ మాటలు చెప్పి మద్యం కల్లు తాగించి ఆమె ఒంటిపై ఉన్న బంగారం, వెండి నగలతో పాటు రూ.30 వేల నగదును ఇద్దరు దంపతులు దొంగిలించారు. ఈ క్రమంలో బాధితురాలు నర్సవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసినట్లు రామాయంపేట పోలీసులు తెలిపారు. ఖాజాపూర్ గ్రామానికి చెందిన ధరావత్ శీను, ఆయన భార్య ధరావత్ భూలీలను నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ తరలించారు. ఓ మధ్యవర్తి వద్ద తాకట్టు పెట్టిన ఒక జత బంగారం కమ్మలు, గుండ్లు, వెండి కడియాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. అపరిచిత వ్యక్తులను నమ్మి ప్రజలు మోసపోవద్దని సూచించారు. ఈ దొంగలను పట్టుకునే విషయంలో సహకరించిన ఆటో డ్రైవర్ మక్కల మహిపాల్‌ను సీఐ ప్రత్యేకంగా అభినందించారు.

# నిందితున్ని వలపన్ని పట్టుకున్న పోలీసులు

హైదరాబాద్,ప్రజాభూమి

మాదక ద్రవ్యాల కేసులో ఓ నిందితుడిని అరెస్ట్ చేసేందుకు తెలంగాణ పోలీసులు మహారాష్ట్ర వెళ్లారు. ఈ క్రమంలో అక్కడ నిందితుడు చేసిన పనులు అచ్చం సినిమాను తలపించాయి. నిందితుడు తప్పించుకునే క్రమంలో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు నిందితుడు పదో అంతస్తు బాల్కనీ నుంచి దూకేందుకు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో చాలాసేపు ఉత్కంఠ నెలకొంది. తీవ్రంగా శ్రమించి పోలీసులు చివరకు అతడ్ని పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో మతీన్ ప్రధాన నిందితుడు. ఏడు నెలలుగా పరారీలో ఉన్న మతీన్, మహారాష్ట్రలోని థాణెలో ఉన్నట్లు తెలంగాణ పోలీసులకు సమాచారం అందింది. దీంతో హైదరాబాద్ పోలీసులు అరెస్ట్ వారెంట్ రెడీ చేసుకుని అక్కడికి వెళ్లారు. మహారాష్ట్రలోని స్థానిక కాశీమీరా పోలీస్‌స్టేషన్ సిబ్బంది సహకారంతో మతీన్ కోసం సోమవారం (డిసెంబర్? 02) మీరా రోడ్ ప్రాంతానికి వెళ్లారు. అక్కడి ఓ అపార్టుమెంట్‌లోని పదో అంతస్తులో నిందితుడు ఉన్నట్లు తెలుసుకున్నారు. మెల్లగా గుట్టు చప్పుడు కాకుండా అపార్ట్?మెంట్?లోకి ప్రవేశించారు. నిందితుడు నివాసం ఉన్న ఇంటి తలుపు తట్టారు. పోలీసులు తన కోసమే వచ్చారని నిందితుడు మతీన్? విషయాన్ని గ్రహించాడు. ఇక తప్పించుకునే క్రమంలో బాల్కనీలోని గ్రిల్స్ తీసి అక్కడి నుంచి దూకేందుకు ప్రయత్నించాడు. పోలీసులు అతడితో మాట్లాడుతూనే స్థానిక అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది బాల్కనీ పక్కన ఓ పెద్ద వల ఏర్పాటు చేశారు. కొందరు పోలీసులు అతడిని మాటల్లో పెట్టి అపార్ట్‌మెంట్ లోపలికి వెళ్లి పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. థాణె న్యాయస్థానంలో హాజరు పరిచిన అనంతరం హైదరాబాద్‌కు తీసుకురానున్నారు. మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు మాదక ద్రవ్యాల సరఫరాపై నిఘాను మరింత పటిష్టం చేశారు. ఈ డ్రగ్స్ కేసుల్లో ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేస్తూనే ఉంది.

# ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు

- సంభల్‌కు బయల్దేరిన రాహుల్, ప్రియాంక గాంధీ
- అడ్డుకున్న పోలీసులు



న్యూఢిల్లీ, ప్రజాభూమి

దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని సంభల్‌లో న్యాయస్థానం ఆదేశాల మేరకు ఓ ప్రార్థనా మందిరంలో సర్వే చేస్తుండగా అల్లర్లు చెలరేగిన విషయం తెలిసిందే. ఈ అల్లర్లలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా బుధవారం సంభల్‌కు బయల్దేరారు. అయితే, వారిని ఘాజీపూర్ సరిహద్దు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను వారి వాహనాలకు అడ్డుపెట్టారు. సంభల్ వెళ్లేందుకు అనుమతి నిరాకరించారు. దీంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసుల తీరుపై కాంగ్రెస్ కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేశారు. బారికేడ్లను ఎక్కి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ కారు దిగి పోలీసులతో మాట్లాడినప్పటికీ వారు ఎలాంటి అనుమతీ ఇవ్వలేదు. చేసేదేమీ లేక రాహుల్, ప్రియాంక సరిహద్దు వద్దే వెనక్కి తిరిగారు. ఢిల్లీకి బయల్దేరారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. మేము సంభల్‌కు వెళ్లాలనుకున్నాం.. కానీ పోలీసులు అడ్డుకున్నారని చెప్పారు. 'సంభల్ వెళ్లేందుకు పోలీసులు మమ్మల్ని అనుమతించడం లేదు. అక్కడికి వెళ్ళడం నా హక్కు. కానీ వారు నన్ను అడ్డుకుంటున్నారు. సంభల్ వెళ్లి అక్కడి పరిస్థితుల గురించి తెలుసుకోవాలనుకుంటున్నాం. అక్కడ ఏం జరుగుతోందో చూడాలనుకుంటున్నాం. కానీ మమ్మల్ని అక్కడికి వెళ్లకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు' అంటూ రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంభల్‌కు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడంపై ప్రియాంక గాంధీ స్పందించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత అని, ఆయనకు రాజ్యాంగపరమైన హక్కులు ఉన్నాయన్నారు. ఆయన్ని అడ్డుకోవడం సరికాదన్నారు.

# ఆ బడిలో ఒకే విద్యార్థి .. ఒకే ఉపాధ్యాయుడు

- పాఠాలు చెప్పేందుకు రోజు 5 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తున్న టీచర్

ప్రజాభూమి వరంగల్



వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధి శివారులోని కోనాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఒకే విద్యార్థి, ఒక్కరే ఉపాధ్యాయుడు ఉన్నారు. ఏడో డివిజన్ పరిధిలోని కోనాపురంలో 50 కుటుంబాలు ఉండగా, ఆర్థిక పరిస్థితి దృష్ట్యా పిల్లలను వసతి గృహాల్లో, గురుకులాల్లో ఉంచి చదివిస్తున్నారు. ఇక్కడి ప్రాథమిక పాఠశాలలో రెండో తరగతి విద్యార్థి ఎలికట్టె శ్రేయస్ ఒక్కడే చదువుకుంటున్నాడు. ఈ విద్యార్థికి పాఠాలు చెప్పేందుకు ఒక్కరే ఉపాధ్యాయుడు జగన్ మోహన్ వర్ధన్నపేట నుంచి సుమారు 5 కిలోమీటర్లు సైకిల్‌పై వచ్చి వెళ్తున్నారు.

**ఆ స్కూల్లో ఒకే విద్యార్థిని – ఒకే ఉపాధ్యాయుడు – ఎక్కడంటే?**

పాఠశాలలో రెండు గదులు ఉండగా, ఒక తరగతిలో అంగన్‌వాడీ కేంద్రం, మరో గదిలో పాఠశాలను నడుపుతున్నారు. దీంతో పాటు మూడు కిలోమీటర్ల దూరంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాలలున్నాయి. ఎస్సీ బాలికల వసతి గృహం, ఎస్టీ గురుకుల బాలికల విద్యాలయం, ఎస్టీ బాలుర వసతి గృహం ఉండటంతో ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. అంగన్‌వాడీ కేంద్రంలో ప్రస్తుతం 8 మంది పిల్లలు ఉన్నారు. అందులో అయిదుగురు వచ్చే సంవత్సరం ఒకటో తరగతిలోకి వస్తారని ఉపాధ్యాయుడు చెప్పారు.

**ఐదుగురు విద్యర్థులకు ఏడుగురు ఉపాధ్యాయులు :**

కరీంనగర్ జిల్లా బిజిగిరిషరీఫ్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఐదుగురు విద్యార్థులకు ఏడుగురు ఉపాధ్యాయులు ఉన్నారు. పిల్లలు లేక 9, 10వ తరగతులు జరగడం లేదు. మొత్తంగా ఆరో తరగతిలో ఇద్దరు, ఏడులో ఒకరు, ఎనిమిదో తరగతిలో ఇద్దరు విద్యార్థులు చదువుతున్నారు. వీరిలోనూ రోజూ ఇద్దరు లేదా ముగ్గురే పాఠశాలకు వస్తున్నారు. 2022–23లో ఇక్కడ 18 మంది విద్యార్థులు ఉండేవారు. గతేడాది నలుగురు విద్యార్థులు పదో తరగతి పూర్తి చేశారు. పదో తరగతికి రావాల్సిన ఒక్క విద్యార్థి కూడా వేరే పాఠశాలలో ప్రవేశం పొందడంతో ఆ తరగతిలో విద్యార్థులు లేకుండా పోయారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలపై ఫోకస్ చేస్తున్నారు.


# నగరంలో ట్రాఫిక్ సమస్యలు తీరేలా పైవంతెనలు, రహదారి విస్తరణల ప్రణాళికలు

ప్రజాభూమి హైదరాబాద్,

నగరంలో ట్రాఫిక్ సమస్యలు ప్రజలను, వాహనదారులను రోజురోజుకు వేధిస్తోంది. ఇప్పటికే ఎల్బీనగర్, గచ్చిబౌలి ప్రాంతాల్లో ఆకాశమార్గాలతో కొంత ఇబ్బందులు తీరాయి. అయితే ఈసారి ప్రధానమైన జంక్షన్లలో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించనుంది. ఈ మేరకు మొదటి దశలో రూ.3 వేల 500 కోట్లతో కేబీఆర్ పార్కు చుట్టూ ఫ్లైఓవర్లు, గ్రేడ్ సపరేటర్లను నిర్మించనున్నారు. రెండో దశలో మియాపూర్, ఖైరతాబాద్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, కోఠి, అబిడ్స్ ప్రాంతాలపై దృష్టి సారించనున్నారు. సికింద్రాబాద్?లో ట్రాఫిక్? నియంత్రణకు నివేదికలు ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

**ఆల్విన్ క్రాస్ రోడ్డు, మియాపూర్ జంక్షన్ గ్రేడ్ సెపరేటర్లు మెహిదీపట్నంలో**

అత్తాపూర్, లంగర్‌హౌజ్, హైటెక్‌సిటీ, మెహిదీపట్నంలో ట్రాఫిక్ సమస్య రాకుండా టోలిచౌకి నుంచి నానల్‌నగర్ చౌరస్తా మీదుగా లంగర్‌హౌజ్‌కు 1.36 కి.మీ పొడవునా పైవంతెన నిర్మించనున్నా రు. హైటెక్ సిటీ వైపు వెళ్లే వాహనాలు నానల్‌నగర్‌లో ఆగకుండా 680 కిలోమీటర్ల పొడవునా రెండోస్థాయి పైవంతెన నిర్మించనున్నారు. టోలిచౌకి – అత్తాపూర్ వైపు రేతిబౌలి చౌరస్తా, పీవీఎన్‌ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే మీదుగా కిలోమీటరు పొడవునా రెండోస్థాయి పైవంతెన నిర్మించనున్నారు .రేతిబౌలి చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలు రాకుండా అత్తాపూర్ నుంచి మెహిదీపట్నం వెళ్లే వాహనాల కోసం




దాదాపు రూ.398 కోట్లతో 960 మీటర్ల పొడవునా పైవంతెనల నిర్మాణం చేపట్టనున్నారు. రేతిబౌలి జంక్షన్, నానల్‌నగర్ జంక్షన్ గ్రేడ్ సెపరేటర్లు

**నాగార్జున సర్కిల్‌లో**

పంజాగుట్ట హిందూ శ్మశానవాటిక నుంచి నిమ్స్ వైపు వెళ్లే వాహనాల కోసం 145 కోట్ల రూపాయలతో నాగార్జున సర్కిల్ మీదుగా కిలోమీటరు పొడవునా పైవంతెన నిర్మించనున్నారు. బంజారాహిల్స్ రోడ్డు 3, టీవీ 9 కార్యాలయం కూడలిలో బంజారహిల్స్ నుంచి పంజాగుట్ట కూడలి వైపు వెళ్లే వాహనాల కోసం రూ. 65 కోట్లతో అండర్‌పాస్ నిర్మించబోతున్నారు. బంజారాహిల్స్ విరించి హాస్పిటల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్ పోస్టు వరకు రూ.150 కోట్లతో 100–120 అడుగుల వెడల్పునా రోడ్డు విస్తరణ చేయనున్నారు. ఖాజాగూడ చౌరస్తాలో టోలిచౌకి నుంచి గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనాల కోసం 220 కోట్ల రూపాయలతో అండర్‌పాస్, నానక్‌రామ్‌గూడ నుంచి టోలిచౌకి వైపు పైవంతెన నిర్మించబోతున్నారు.

# గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పటిష్టం : సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, ప్రజాభూమి

గూండా, సామాజిక వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కఠినంగా ఉందని సుప్రీంకోర్టు బుధవారం పేర్కొంది. పిటిషన్‌పై విచారణ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథ్‌లతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. 2023 మేలో గూండా చట్టం కింద పెండింగ్‌లో ఉన్న విచారణలను నిలిపివేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను అలహాబాద్ హైకోర్టు తిరస్కరించింది. దాంతో పిటిషన్ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించగా.. విచారణకు సర్వోన్నత న్యాయస్థానం అంగీకరించింది. ఈ పిటిషన్ గతేడాది నవంబర్‌లో సుప్రీంకోర్టు యూపీ ప్రభుత్వ స్పందన కోరింది. దీంతో గ్యాంగ్‌స్టర్ చట్టం కింద పిటిషనర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సుప్రీంకోర్టు స్టే విధించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫున న్యాయవాదులు గౌరవ్ అగర్వాల్, తన్వి దూబే వాదనలు వినిపించారు. యూపీ గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఎఫ్‌ఐఆర్ నమోదు చేయడం ఎఫ్‌ఐఆర్ నిరాధారమని పేర్కొన్నారు. ఎఫ్‌ఐఆర్ దాఖలు చేయడం న్యాయ ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ ఆరోపించారు. పిటిషనర్‌పై గ్యాంగ్‌స్టర్ల చట్టాన్ని వర్తింపజేయడం పక్షపాతంతో కూడుకున్నదని, ఇది పోలీసు, న్యాయ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడమేనని పిటిషనర్ పేర్కొన్నారు. బుధవారం పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. తొలుత 1986 చట్టంలోని సెక్షన్ల కింద అక్రమ మైనింగ్ కేసు నమోదు చేశారని.. ఒకే అభియోగంపై రెండుసార్లు కేసు నమోదైందన్నారు. గూండా చట్టాన్ని విమర్శించిన ధర్మాసనం దాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఈ చట్టంలోని కొన్ని నిబంధనల రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌ను కూడా కోర్టు విచారిస్తుందని ధర్మాసనం తెలిపింది. అంతకుముందు హైకోర్టులో పిటిషనర్ తరఫు న్యాయవాది గ్యాంగ్‌స్టర్ చట్టం కింద నమోదైన కేసులో తనను ఇరికించారని వాదనలు వినిపించారు. పిటిషనర్ పేరు లేని మరో కేసు ఆధారంగానే గ్యాంగ్‌స్టర్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తరఫు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు.

# నిర్మల్ జిల్లా కేంద్రంలో ఏసీబీ దాడులు

- సీబీకి చిక్కిన మరో అధికారి

నిర్మల్, ప్రజాభూమి

ఉమ్మడి అదిలాబాద్ లో ఏసీబీ దాడులు ఉద్యోగులకు కామన్ అయిపోయింది. నిర్మల్ జిల్లా కేంద్రంలోనే ఎన్నో దాడులు జరిగినప్పటికీ ఏ ఒక్క ఉద్యోగి చలనం లేనట్టుగా ఉంది. వరుస దాడులు జరుగుతున్నప్పటికి ఉద్యోగులలో భయం లేకుండా పోయిందని మరొకసారి రుజువైంది. నిర్మల్ జిల్లాలో సరిగ్గా ఏడాది వ్యవధిలో ఏడు ఏసీబీ కేసులు నమోదైన విషయం మరువకముందే బుధవారం మరొక ఎనిమిదో కేసునమోదు కావడం గమ నార్హం .నిర్మల్ జిల్లా కేంద్రంలోని బైల్ బజార్ వద్ద గల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. రూ.7వేలు లంచం తీసుకుంటుండగా మార్కెట్ కమిటీ వ్యవసాయ శాఖ ఏడీ శ్రీనివాస్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. కొత్త లైసెన్స్ రెన్యువల్ కు పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా, ఏడు వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నారని, ఇవాళ రూ.7 వేలను కార్యాలయంలో ఏడీ శ్రీనివాస్‌కు బాధితుడు వెంకట్ ఇస్తుండగా ఏసీబీ అధికారులు దాడులు చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నిర్మల్ జిల్లాలో ఏసీబీ అధికారుల వరుస దాడులతో అధికారుల గుండెల్లో దడ పుట్టిస్తుంది.




# కొణిజేటి రోశయ్యకు పుష్పాంజలి ఘటించిన సీఎం రేవంత్ రెడ్డి

- విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ
- నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్ష

హైదరాబాద్,ప్రజాభూమి



హైదరాబాద్ లో మాజీ సీఎం రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. పలు సందర్భాల్లో రోశయ్య తనను ప్రోత్సహించారని గుర్తు చేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్యకు సీఎం రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. రోశయ్య 3వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆర్యవైశ్య ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు హైదరాబాద్ లో ఏదైనా మంచి ప్రదేశాన్ని గుర్తిస్తే అక్కడ రోశయ్య విగ్రహ ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నాలుగో వర్ధంతిలోపు విగ్రహ ఏర్పాటు జరగాలని ఆకాంక్షించారు. రోశయ్య వర్ధంతి కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. శాసనమండలి, శాసనసభలో పోటీ పడి స్పీచ్ ఇవ్వాలన్న స్ఫూర్తిని రోశయ్య ఇచ్చారని గుర్తు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆర్థిక మంత్రిగా రోశయ్య క్రమశిక్షణ పాటించడం వల్లనే 16 వేల కోట్ల మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పడిందన్నారు. "చుక్క రామయ్య,ప్రొఫెసర్ నాగేశ్వర్, రోశయ్య లాంటి వారి మధ్య శాసనమండలిలో ఎమ్మెల్సీ గా మాట్లాడేందుకు నేను భయపడ్డాను. నీటి పారుదల శాఖ పైన మండలిలో నేను మాట్లాడినప్పుడు నన్ను తన ఛాంబర్ కు పిలిపించుకొని ప్రోత్సహించారు. ప్రతిపక్ష సభ్యుడినైనప్పటికి మండలి గౌరవం పెంచాలన్న ఉద్దేశంతో రోశయ్య నన్ను ఆనాడు ప్రోత్సహించారు. ప్రతిపక్షం లో ఉన్నప్పుడు ప్రశ్నించాలి. పాలక పక్షంలో ఉన్నప్పుడు పరిష్కరించాలని రోశయ్య నాకు సూచించారు" అని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. చట్టసభల్లో అనాటి స్ఫూర్తి కొరవడిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వొద్దన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయన్నారు. "రోశయ్య కుటుంబం రాజకీయాల్లో లేదు. సీఎంగా, గవర్నర్ గా,వివిధ హోదా ల్లో 50 యేళ్ల పైగా రాజకీయాల్లో గొప్పగా రాణించారు. తమిళనాడు గవర్నర్ గా ఎవరు వెళ్లినా వివాదాల్లో కూరుకుపోతుంటారు..కాని రోశయ్య అక్కడ వివాదాలు లేకుండా రాణించారు. అనాటి ముఖ్యమంత్రులకు రోశయ్య కుడి భుజం లా వ్యవహారించడం వల్లనే వారు సమర్థంగా పనిచేశారు. రోశయ్య లాంటి సహచరులు ఇప్పుడు లేకపోవడం పెద్ద లోటు. ప్రతిపక్షాల నుంచి వచ్చే ప్రశ్నల నుంచి ప్రభుత్వాన్ని రోశయ్య కంచె వేసి కాపాడేవారు" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. నెంబర్ 2 స్థానంలో రోశయ్య ఉండాలని ఆ నాటి ముఖ్యమంత్రులు కోరుకున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. "ముఖ్యమంత్రి స్థానం కోసం ఏ నాడు రోశయ్య తాపత్రయపడలేదు. రోశయ్య నిబద్ధత కారణంగానే అన్ని హోదాలు ఆయన ఇంటికి వచ్చాయి. సభలో సమస్యలను వ్యూహాత్మకంగా ఎదుర్కొవాలంటే రోశయ్య ఉండాలనే ముద్ర ఆయన బలంగా వేశారు. రాజకీయాల్లో ఆర్య వైశ్యులకు సముచిత స్థానం ఇస్తాం. నేను హైదరాబాద్ వ్యక్తినని గతంలో రోశయ్య స్పష్టం చేశారు. హైదరాబాద్ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున రోశయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం" అని స్పష్టం చేశారు.

# లక్నో కెప్టెన్సీ రేసులో రిషభ్ పంత్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ ఎవరనే దానిపై ఊహగానాలు చెలరేగుతున్నాయి. అయితే వేలంతో అత్యధిక ధర పెట్టి రిషభ్ పంత్ (రూ.27 కోట్లు)ను కోనుగోలు చేసిన ఫ్రాంచైజీ.. అతడినే కెప్టెన్ గా చేసే అవకాశముందని క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ విషయంపై తాజాగా లక్నో యజమాని సంజీవ్ గోయెంకా మనసు విప్పారు. కెప్టెన్సీ విషయంలో అందరూ ఊహిస్తున్న విధంగానే ఉంటుందని, ఎలాంటి సర్ప్రైజ్ లు ఉండబోవని గోయెంకా పేర్కొనారు. ఈనెల మొదటి, రెండు వారం ముగిసేలోపల సారథి నియామకం ఉంటుందని తెలిపారు. మరోవైపు మెగావేలంలో దాదాపుగా తాము అనుకున్నట్లే కొనుగోలు చేశామని తెలిపారు. పంత్ ను దక్కించుకోవడం కోసం ప్రత్యేక వ్యూహాన్ని రూపొందిచుకున్నామని తెలిపారు. ఢిల్లీ క్యాపిటల్స్ యజమాని పార్థ్ జిందాల్ కి పంత్ తో స్నేహ సంబంధాలున్నాయని, అతడిని దక్కించుకోవడం కోసం జిందాల్ వేలంలో ఎంతవరకైనా వెళతారని ఊహించానని పేర్కొన్నారు. అప్పటికే శ్రేయస్ అయ్యర్ ను 26.75 కోట్లకు జిందాల్ కొనుగోలు చేయడంతో.. రైట్ టూ మ్యాచ్ సందర్భంగా రూ.27 కోట్ల ధరను పంత్ కు నిర్ణయించినట్లు పేర్కొన్నారు. మరోవైపు పంత్ తమ ఫ్రాంచైజీతో మరో 10-12 ఏళ్లుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సీజన్ లో ఐడెన్ మార్క్రమ్ (దక్షిణాఫ్రికా), మిచెల్ మార్ష్ (ఆస్ట్రేలియా)లలో ఒకరితో కలిసి పంత్ ఓపెనింగ్ చేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వేలంలో ముఖ్యంగా లక్నో మిడిలార్డర్ భారత ఆటగాళ్లతో నింపాలని వ్యూహాన్ని రచించుకున్నట్లు తెలిపారు. మరోవైపు వేలంలో తమ ప్రదర్శన పట్ల సంతోషంగా ఉన్నట్లు పేర్కొన్నారు. జట్టు సమతూకంగా ఉందని, మరే జట్టు ఇంత బలంగా లేదని తెలిపారు. ఎనిమిదో స్థానం వరకు బ్యాటింగ్ చేయగల ఆటగాళ్లు ఉన్నారు. అలాగే పేస్ బౌలింగ్ కూడా సమర్థులైన భారత ప్లేయర్లతో నిండి ఉందని వ్యాఖ్యానించారు. తమ టీంలో నలుగురు లీడర్లు ఉన్నారని, రిషభ్ పంత్, మార్క్రమ్‌బీ మార్ష్, పూరన్.. వీరంతా గెలవాలనే తపన కలిగి ఉన్నారని తెలిపారు. ఇక వేలం ముగిసిందని, జట్టు కూర్పు గురించి టీమ్ డైరెక్టర్లు జహీర్ ఖాన్, కోచ్ జస్టిన్ లాంగర్ చూసుకుంటారని వివరించారు. గత సీజన్ లో లక్నోకు కేఎల్ రాహుల్ కెప్టెన్ గా వహించగా.. టీం లీగ్ దశకే పరిమితమైంది.

## రెండో టీ20లో 10 వికెట్ల తేడాతో

# పాక్ ఘన విజయం

- జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్ పాకిస్థాన్ కైవసం
- 12.4 ఓవర్లలో 57 పరుగులకే ఆలౌటైన జింబాబ్వే




జింబాబ్వేతో జరుగుతున్న మూడు టీ20ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే పాకిస్థాన్ కైవసం చేసుకుంది. మంగళవారం బులవాయో వేదికగా జరిగిన రెండో టీ20లో 10 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 5.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని సునాయాసంగా ఛేదించింది. అయితే మొదట టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 12.4 ఓవర్లలో 57 పరుగులకే ఆలౌటైంది. ఓ దశలో 37/0తో ఫర్వాలేదన్న స్థితి నుంచి 57 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్లు బ్రెయిన్ బెన్నెట్ (21బీ 14 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్), టి మరుమణి (16బీ 14 బంతుల్లో, 3 ఫోర్లు) నిలకడగా బ్యాటింగ్ ఆరంభించారు. 4.2 ఓవర్లలో ఆరు బౌండరీలు, ఓ సిక్సర్‌తో 37 పరుగులు జోడించారు. కానీ ఆ తర్వాత వరుసగా పెవిలియన్‌కు చేరారు. అనంతరం బ్యాటింగ్‌కు వచ్చిన బ్యాటర్లు కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయారు. పాకిస్థాన్ బౌలర్లలో సూఫీ ముఖీమ్ 2.4 ఓవర్లలో మూడు పరుగులే ఇచ్చి అయిదు వికెట్లు పడగొట్టాడు. అబ్బాస్ అఫ్రిది (2/2) రెండు వికెట్లు, కెప్టెన్ సల్మాన్ అఘా (1/7), హారిస్ రవూఫ్ (1/13), అబ్రార్ అహ్మద్ (1/21) తలో వికెట్ తీశారు. అయితే టీ20 చరిత్రలో జింబాబ్వేకు ఇదే అత్యల్ప స్కోరు. అంతకుముందు ఈ ఏడాది శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో చేసిన 82 పరుగులు అత్యల్పంగా ఉండేవి. ఛేదనలో పాకిస్థాన్ 33 బంతుల్లో వికెట్ నష్టపోకుండా లక్ష్యాన్ని సాధించింది. ఓపెనర్లు సయిమ్ అయుబ్ (36 నాటౌట్‌బీ 18 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్), ఒమైర్ యూసఫ్ (22 నాటౌట్‌బీ 15 బంతుల్లో, 2 ఫోర్లు, 1 సిక్సర్) దూకుడుగా ఆడి జట్టుకు విజయాన్ని అందించారు. కాగా, జింబాబ్వే పర్యటనలో వన్డే సిరీస్‌ను పాక్ 2-1తో గెలిచిన సంగతి తెలిసిందే.

# టీమిండియా గోల్డెన్ ఆర్మ్ బుమ్రా



ఒకప్పుడు టీమిండియా ఆడుతుందంటే కేవలం బ్యాటర్లను మాత్రమే చూసే కళ్లు... ఇప్పుడు ఆ బౌలర్ కోసం వెతుకుతున్నాయి. ఒకప్పుడు ఓ బ్యాటర్ వచ్చి భారీ సెంచరీ చేసి జట్టును గెలిపిస్తాడులే అని భావించే అభిమానులు... ఇప్పుడు ఆ బౌలర్ ఉంటే చాలు ఎలాగైనా గెలిచేస్తామనే నమ్మకానికి వచ్చేశారు. ఒకప్పుడు బ్యాటర్లను స్టార్లుగా చూసే క్రీడా ప్రేమికులు.. ఇప్పుడు ఈ బౌలింగ్ స్టార్ ను చూసి ఉబ్బితబ్బిబయిపోతున్నారు. ఒకప్పుడు పేస్ పిచ్ చేయాలంటే భయపడే భారత క్యూరేటర్లు.. ఇప్పుడు అతడున్నాడనే ధైర్యంతో నిర్భయంగా పేస్ పిచ్ లను తయారు చేస్తున్నాడు.. ఈ పాటికే మీకు అర్థమై పోయి ఉంటుంది. మనం ఎవరి గురించి మాట్లాడుకుంటున్నామో.. అతనే టీమిండియా స్టార్ పేసర్, పేసు గుర్రం జస్ప్రీత్ బుమ్రా( . బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో కెప్టెన్ గా.. టీమిండియా పేసర్ గా బుమ్రా రాణించిన తీరుపై ప్రశంసల వర్షం కురుస్తోంది. బుమ్రా లాంటి బౌలర్ మాకు ఉంటే బాగుండు అని ఆస్ట్రేలియా క్రికెటర్లు మాట్లాడుకునే స్థాయికి ఇప్పుడు బుమ్రా ఎదిగేశాడు. “ ఇలాంటి మనిషి ఒకడు ఇలా తరంపై నడయాడిన సంగతి.. నమ్మరాదని నమ్మకముందే ముందు తరాలకు చెప్పండి” అని మహాత్మ గాంధీ గురించి అల్బర్ట్ ఐన్ స్టీన్ వ్యాఖ్యానించాడు. ఇప్పుడు కాస్త అటుఇటుగా.. ఆస్ట్రేలియా విధ్వంసకర ఓపెనర్ ట్రావిస్ హెడ్ కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేశాడు. “ తన క్రికెట్ ప్రయాణం ముగిశాక బుమ్రా లాంటి గొప్ప బౌలర్ ను తాను చూశానని.. అతనితో కలిసి క్రికెట్ ఆడానని నా మనవళ్లకు చెప్పుకుంటా” ట్రావిస్ హెడ్ వ్యాఖ్యానించాడు. “క్రికెట్ చరిత్రలోనే అత్యంత గొప్ప బౌలర్లలో ఒకడిగా బుమ్రా తన కెరీర్‌ను ముగిస్తాడు. అతడ్ని ఎదుర్కోవడం ఓ బిగ్ ఛాలెంజ్. అయినా సరే బుమ్రాతో క్రికెట్ ఆడడం నాకు చాలా బాగుంది. బుమ్రాను ఇంకా ఎక్కువసార్లు ఎదుర్కోవాలి. “ అని హెడ్ అన్నాడు. మరో క్రికెటర్ స్టీవ్ స్మిత్ కూడా ఇదే అన్నాడు. “బుమ్రాతో కలిసి ఇప్పటికే చాలా మ్యాచులు ఆడా. చాలాసార్లు బుమ్రా బౌలింగ్ నూ కూడా ఎదుర్కొన్నా. కానీ నేను ఎదుర్కొన్న ప్రతీసారి బుమ్రా నాకు కొత్తగానే కనిపిస్తాడు. అతడి బౌలింగ్ ఎదుర్కోవడం ప్రతిసారీ సవాలుగా అనిపిస్తుంది. అతడి బౌలింగ్ శైలి నాకు అస్సలు అంతుచిక్కదు” అని స్టీవ్ స్మిత్ ఇటీవల కామెంట్లు చేశాడు. పెర్త్ టెస్టులో అద్భుత బౌలింగ్?తో టీమిండియాకు బుమ్రా విజయాన్ని అందించాడు. బుమ్రా బౌలింగ్ ను ఎదుర్కోలేక తమ బ్యాటర్లు కకావికలమవుతుంటే కొందరు ఆస్ట్రేలియా అభిమానులు.. బుమ్రా చెకింగ్ చేస్తున్నాడని చిల్లర ఆరోపణలు కూడా చేశారు. కానీ ఇవేమీ బుమ్రా ఆత్మవిశ్వాసాన్ని దెబ్బకొట్టలేదు. కంగారు గడ్డపై కంగారులను కంగారు పెట్టి భారత్ కు బుమ్రా ఘన విజయం అందించాడు. తొలి టెస్టులో ఆస్ట్రేలియాను 295 పరుగులతో టీమిండియా చిత్తు చేసిందంటే అది బుమ్రా ఘనతే. ఇక డిసెంబర్ ఆరు నుంచి రెండో టెస్టు జరగనుంది. అడిలైడ్ వేదికగా జరిగి ఈ టెస్టు మ్యాచు డే అండ్ నైట్ జరగనుంది. ఈ పింక్ బాల్ టెస్టులో కంగారు బ్యాటర్లకు బుమ్రా నుంచి ముప్పు పొంచి ఉంటుందని మాజీ క్రికెటర్లు అంచనా వేస్తున్నారు. బుమ్రా బంతులను ఎలా ఎదుర్కోవాలో తెలియక ఆసిస్ బ్యాటర్లు తలలు పట్టుకుంటున్నారట. బుమ్రా బంతులను ఎలా ఎదుర్కోవాలనే దానిపైనే కంగారుల ప్రణాళికలన్నీ తిరుగుతున్నాయన్న టాక్ క్రికెట్ వర్గాల్లో వినిపిస్తోంది.


# అండర్ 19 ఆసియాకప్ 2024లో టీమిండియా ఘన విజయం!

- వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర బ్యాటింగ్



అండర్ 19 ఆసియాకప్ 2024లో భారత్ మరో విజయాన్ని సాధించింది. యూఏఈతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 10 వికెట్ల తేడాతో గెలిచిన భారత అండర్ 19 టీమ్.. సెమీఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. గ్రూప్-ఏలో పాకిస్థాన్, యూఏఈ, జపాన్‌తో ఉన్న భారత్.. 3 మ్యాచ్‌ల్లో రెండు గెలిచి టేబుల్ రన్నరప్‌గా సెమీఫైనల్ చేరింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ(46 బంతుల్లో 3 ఫోర్లు, 6 సిక్స్‌లతో 76 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు. ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన యూఏఈ 44 ఓవర్లలో 137 పరుగు లకు కుప్పకూలింది. ముహమ్మద్ రయన్(35) మినహా అంతా విఫలమయ్యారు. భారత బౌలర్లలో యుధజిత్ గుహ మూడు వికెట్లు తీయగా.. చేతన్‌శర్మ, హార్దిక్ రాజ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. కేపీ కార్తికేయ, ఆయుష్ మాత్రే తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేధనకు దిగిన భారత్ 16.1 ఓవర్లలో 143 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. వైభవ్ సూర్యవంశీతో పాటు ఆయుష్ మాత్రే(51 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లతో 67 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించా రు. 13 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 6 సిక్సర్లతో అలరించాడు. ఐపీఎల్ 20 25 మెగా వేలంలో రూ. 1.10 కోట్లు పలికి అందరి దృష్టిని ఆకర్షించిన వైభవ్ సూర్యవంశీ.. ఈ టోర్నీలి రెండు మ్యాచ్‌ల్లో విఫలమయ్యాడు. పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్‌లో ఒక్క పరుగే చేసిన ఈ చోటా సూరీడు.. జపాన్‌తో 23 పరుగులకే వెనుదిరి గాడు. మూడో మ్యాచ్‌లో మాత్రం తన అసలు సిసలు బ్యాటింగ్‌తో ఆకట్టు కున్నాడు.రాజస్థాన్ రాయల్స్ ఈ చోటీ సూరీడుని కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. 13 ఏళ్ల వయసు లోనే ఐపీఎల్ వేలంలో అమ్ముడైన ఆటగాడిగా ఈ బీహార్ కుర్రాడు రికార్డ్ సాధించాడు. అంతేకాకుండా అండర్ 19 క్రికెట్ చరిత్రలోనే అతి పిన్నవయస్కుడిగా కూడా నిలిచాడు. శుక్రవారం జరిగే సెమీఫైనల్లో శ్రీలంకతో భారత్ తలపడనుంది. డిసెంబర్ 10న దుబాయ్ వేదికగా ఫైనల్ జరగనుంది.

# మోకాలికి కట్టు కట్టుకుని కోహ్లీ ప్రాక్టీస్



బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో తొలి టెస్టు గెలిచి టీమిండియా మంచి ఫామ్ లో ఉంది. డిసెంబర్ ఆరు నుంచి జరిగే రెండో టెస్టుకు కూడా సిద్ధమవుతోంది. ఈ టెస్టులోనూ గెలిచి ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్ దిశగా మరో అడుగు ముందుకేయాలని భారత జట్టు పట్టుదలగా ఉంది. అయితే తొలి టెస్టులో అద్భుత శతకంతో ఫామ్ లోకి వచ్చిన.. కింగ్ కోహ్లీ మోకాలికి గాయమైందన్న వార్తలతో.. టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. రెండో టెస్టు జరగనున్న ఆడిలైడ్ కు చేరుకున్న భారత జట్టు పూర్తి ప్రాక్టీస్ లో మునిగిపోయింది. రెండో టెస్టు మ్యాచ్‌కు ముందు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మోకాలికి కట్టు కట్టుకుని ప్రాక్టీస్ చేయడంతో భారత క్రికెట్ జట్టు అభిమానులు ఆందోళనకు గురయ్యారు. ప్రాక్టీస్ సెషన్‌లో విరాట్ మోకాలి నొప్పితో తీవ్రంగా బాధపడినట్లు తెలుస్తోంది. మోకాలి నొప్పి నుంచి తేరుకునేందుకు విరాట్.. వైద్యుల సహాయం కూడా తీసుకోవడం కనిపించింది. దీంతో కోహ్లీకి గాయమైందని.. అతడు రెండో టెస్టుకు అందుబాటులో ఉండడం కష్టమేనన్న ఊహాగానాలు చెలరేగుతున్నాయి. అయితే దీనిపై బీసీసీఐ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ చారిత్రాత్మక విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచులో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అద్భుతమైన సెంచరీతో సిరీస్‌ను అద్భుతంగా ప్రారంభించాడు.జూలై 2023 తర్వాత కోహ్లీ టెస్ట్ సెంచరీ చేశాడు. “మొదటి ఇన్నింగ్స్‌లో, కోహ్లీ ప్రత్యర్థి బౌలర్లను ఎదుర్కోవడంపై దృష్టి సారించాడు. తన సహజ శైలికి భిన్నంగా బ్యాటింగ్ చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో, అతను తన లయను అందుకున్నాడు. సెంచరీ చేశాడు. కోహ్లీ ఫామ్ కొనసాగితే ఆస్ట్రేలియాకు కష్టాలు తప్పవు” అని పాంటింగ్ వెల్లడించాడు. బీజీటీలో భాగంగా భారత్-ఆస్ట్రేలియా మధ్య ఈనెల 6 నుంచి రెండో టెస్టు ప్రారంభం కానుంది. ఈ టెస్టుకు ముందు కోహ్లీని ఓ రికార్డు ఊరిస్తోంది. ఈ టోర్నీలో అత్యధిక సెంచరీలు చేసిన ప్లేయర్‌గా నిలిచేందుకు అతడికి అవకాశం వచ్చింది. బీజీటీలో అత్యధిక సెంచరీలు(9) చేసిన ప్లేయర్‌గా టెండూల్కర్ ఉన్నాడు. కోహ్లీ కూడా 9 సెంచరీలు చేశాడు. మరో సెంచరీ చేస్తే బీజీటీలో అత్యధిక శతకాలు చేసిన ప్లేయర్‌గా కోహ్లీ నిలుస్తాడు. పెర్త్ టెస్టులో ఓడిపోవడంతో ఆస్ట్రేలియా క్రికెట్‌జట్టులో విభేదాలు ఏర్పడినట్లు తెలుస్తోంది. మ్యాచులో ఓటమికి బ్యాటర్లే కారణమనే భావన బౌలర్లలో ఉందని వినిపిస్తోంది.

# పొగరు దించిన అమ్మాయి..



సమంత సోషల్ మీడియాలో ఏం పోస్ట్ చేసినా కూడా ఇటీవల ఇంటర్నెట్ వరల్డ్ లో తెగ వైరల్ అవుతున్నాయి. రీసెంట్ ఆమె తండ్రిని పోగొట్టుకున్న విషయం తెలిసిందే. ఆ బాధలో ఉన్న సమంత ప్రస్తుతం కుటుంబం సభ్యులతోనే సమయాన్ని గడుపుతోంది. బాలీవుడ్ ప్రాజెక్ట్ లు కొన్ని చర్చల దశలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడైతే ఆమె షూటింగ్స్ కు వెళ్లే అవకాశం లేదని తెలుస్తోంది. ఇక సమంత కొద్దీ సేపటి క్రితమే షేర్ చేసిన ఒక వీడియో వైరల్ అవుతోంది. సమంత తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో “ఫైట్ లైక్ ఏ గర్ల్” అనే క్యాప్షన్‌తో ఓ చిన్న వీడియో షేర్ చేశారు. ఈ వీడియోలో ఒక చిన్న అమ్మాయి రెస్లింగ్ మ్యాచ్‌లో అబ్బాయిపై గెలిచిన దృశ్యం ఉంది. ముందుగా షేక్ హ్యాండ్ ను పొగరుతో ఇచ్చిన అబ్బాయిపై ఆమె గెలిచింది. అనంతరం ఆ పిల్లవాడు ఏడవడం అందులో ఉంది. ఇక సామ్ ఈ టైమ్ లో ఆ తరహా వీడియో షేర్ చేసిన విధానం హాట్ టాపిక్ గా మారింది. నాగచైతన్య, శోభిత ధూళిపాళ్ల వివాహానికి కొన్ని గంటల ముందు సమంత ఈ పోస్ట్ చేయడం వివాదస్పదంగా మారింది. ఆమె సందేశం గురించి నెటిజన్లు రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. చైతూ, శోభిత వివాహం డిసెంబర్ 4న హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో జరగనుంది. ఈ స్టూడియో 1976లో నాగచైతన్య తాత, లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు స్థాపించారు. చైతూ ఈ ప్రత్యేక రోజుకు తన తాతను గౌరవిస్తూ సంప్రదాయ వేషధారణలో కనిపించనున్నారని సమాచారం. చైతన్య, శోభిత లవ్ స్టోరీ గురించి నాగార్జున గతంలో పంచుకున్న విషయాలు ఆసక్తికరంగా మారాయి. “గూఢచారి” చిత్రంలో శోభిత నటన చూసి ఇంప్రెస్ అయిన నాగ్, ఆమెను హైదరాబాద్‌లోని తన ఇంటికి ఆహ్వానించారు. అప్పుడే చైతన్య, శోభిత మొదటిసారి కలుసుకున్నారని నాగ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. వారి పెళ్లి సమయం రాత్రి 8:15కి నిర్ణయించబడింది. వెడ్డింగ్ వేడుకలు 8 గంటల పాటు కొనసాగనున్నాయి. శోభిత ఈ ప్రత్యేకమైన రోజున కాంచీవరం పట్టు చీరలో కనిపించనుంది. ఆ చీరలో నిజమైన బంగారు కూడా ఉంటుందట. అదనంగా, ఆంధ్రప్రదేశ్‌లోని పొందూరు నుంచి చేతివేసిన ఖాదీ చీరను చైతన్యకు మ్యాచ్ అయ్యేలా ఎంపిక చేశారు. ఇటీవల, వారి మంగళస్నానం ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ పద్ధతులు వారి పెళ్లికి గట్టి హైలైట్ అవుతుండగా, సమంత పోస్ట్ చేసిన “ఫైట్ లైక్ ఏ గర్ల్” సందేశం కొత్త చర్చలకు దారితీసింది. సాధారణంగా సమంత అప్పుడప్పుడు మహిళలకు సపోర్ట్ చేసే విధంగా అనేక రకాల సందేశాలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ ఉంటుంది. ఇక అందులో భాగంగానే ఆమె ఒక అబ్బాయి పొగరును అమ్మాయి తన విజయంతో దీంచేసింది అనేలా మరో సందేశం ఇచ్చినట్లు అర్థమవుతుంది. ఇక సామ్ షేర్ చేసిన ఈ వీడియో ఎప్పటిలాగే సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# పుష్ప 2 వరల్డ్ వైడ్ ఓపెనింగ్స్.. ఎంత రావచ్చు?



అల్లు అర్జున్, రష్మిక మందన్న, ఫాహద్ ఫాజిల్ ప్రధాన పాత్రల్లో నటించిన పుష్ప 2 పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదలకు సిద్ధంగా ఉంది. ముందు రోజే, డిసెంబర్ 4న, ఇండియా, యుఎస్‌లో ప్రత్యేక ప్రీమియర్ షోలతో అసలు జాతర స్టార్ట్ కానుంది. ఈ చిత్రం దాదాపు 12,000 స్క్రీన్లతో రిలీజ్ కానుంది. అల్లు అర్జున్ కెరీర్ లో కూడా ఇది బిగ్గెస్ట్ రికార్డ్. పీమియర్ షోలతో పాటు మొదటి రోజు టికెట్ అమ్మకాలు రికార్డుల స్థాయిలో కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు, భారతదేశంలో రూ. 70 కోట్ల అడ్వాన్స్ బుకింగ్స్ పూర్తి కాగా, ప్రీమియర్ షోస్ కోసం రూ. 7 కోట్ల అమ్మకాలు నమోదయ్యాయి. ఈ గణాంకాలను కలుపుకుని, మొత్తం రూ. 77 కోట్ల ప్రీ-సేల్స్ సాధించగా, విడుదల తేదీ నాటికి ఇది రూ. 90 నుండి రూ. 100 కోట్ల వరకు చేరే అవకాశముంది. ఇందులో తెలుగు వెర్షన్ రూ. 38 కోట్లతో ముందంజలో ఉండగా, హిందీ వెర్షన్ రూ. 27 కోట్ల ప్రీ-సేల్స్ సాధించింది. వరల్డ్ వైడ్ గా కూడా ఈ చిత్రానికి భారీ స్పందన లభిస్తోంది. ఓవర్సీస్ మార్కెట్ లో ప్రీమియర్ షోలతో కలిపి రూ. 35 కోట్ల టికెట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయి. ఈ లెక్కలను బట్టి, ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 మొదటి రోజు ఇండియాలో రూ. 170 కోట్ల వరకు సాధించే అవకాశం ఉంది, ఇక రూ. 65 కోట్ల వరకు ఓవర్సీస్ మార్కెట్‌లో రాబట్టే అవకాశం ఉంది. మొత్తంగా మొదటి రోజు రూ. 235 కోట్ల గ్లోబల్ కలెక్షన్లు ఈ చిత్రానికి లభించవచ్చని అంచనా. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రాంతాల్లో ఒక్క రోజులోనే రూ. 73 కోట్ల గ్రాస్ సాధించవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. కర్ణాటకలో రూ. 15 కోట్లు, తమిళనాడులో రూ. 8 కోట్లు, కేరళలో రూ. 7 కోట్ల వరకు కలెక్షన్లు రావచ్చని అంచనా. ఇక అంతర్జాతీయ మార్కెట్లో %వి%7.25 మిలియన్ నుంచి %వి%8.25 మిలియన్ (62 నుండి 72 కోట్లు) వరకు కలెక్షన్లు రవచ్చని చెబుతున్నారు. ఈ సూపర్ బిగ్గెస్ట్ రికార్డుతో, బాహుబలి 2 అందించిన రూ. 200 కోట్ల ఓపెనింగ్ డే రికార్డును పుష్ప 2 బద్దలుకొట్టనుంది. అల్లు అర్జున్ తన స్టార్ పవర్‌ను మరో స్థాయికి తీసుకెళ్తూ, భారతీయ సినిమాల్లో ఒక అతిపెద్ద క్రౌడ్ పుల్లర్‌గా రానిస్తున్నాడు. ఈ సినిమాతో ఎలాగైనా బాక్సాఫీస్ వద్ద వెయ్యి కోట్ల మార్క్ ను వీలైనంత త్వరగా అందుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే ప్రీ రిలీజ్ బిజినెస్ ద్వారా సినిమా వెయ్యి కోట్ల మార్క్ ను టచ్ చేసిందని అంటున్నారు. ఇక టాక్ బాగుంటే అనుకున్న టార్గెట్ ను ఫస్ట్ వీక్ లోనే అందుకునే అవకాశం ఉంది.



## తుది దశకు చేరిన
# ‘ది గర్ల్ ఫ్రెండ్’

చిత్రటీంకు సుకుమార్ శుభాకాంక్షలు

రష్మిక ప్రధాన పాత్రలో నటిస్తున్న ప్రేమకథాచిత్రం ‘ది గర్ల్ ఫ్రెండ్’. దీక్షిత్‌శెట్టి కథానాయకుడు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ చివరి దశలో ఉంది. త్వరలోనే టీజర్ విడుదల చేయనున్నారు. రీసెంట్‌గా టీజర్ చూసిన అగ్ర దర్శకుడు సుకుమార్ చిత్రబృందానికి శుభాకాంక్షలు అందించారు. రష్మిక క్లోజప్ షాట్స్, ఆమె హావభావాలు బాగున్నాయని, దర్శకుడు సరైన యాక్టర్స్‌ని సెలక్ట్ చేసుకున్నాడని సుకుమార్ అభినందించారు. ఈ చిత్రానికి కెమెరా.. కృష్ణన్ వసంత్, సంగీతం.. హేషమ్ అబ్దుల్ వాహబ్, సమర్పణ..అల్లు అరవింద్, నిర్మాణం.. గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటైర్టైన్మెంట్స్. ఇదిలావుంటే.. రష్మిక నటించిన తాజా చిత్రం ‘పుష్ప-2’ ఈ నెల 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. దీంతో పాటు ఆమె హిందీలో ఛావా, సికందర్ చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# పుష్ప 2కు రాంగోపాల్ వర్మ సెటైర్లు

## ఇండ్లీ కథతో ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు






ఏదో ఒక కామెంట్‌తో నెటిజన్లను ఓ వైపు ఆలోచింపజేస్తూనే.. మరోవైపు కొంత అయోమయానికి గురి చేస్తూ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తుంటాడు రాంగోపాల్ వర్మ. ఈ క్రేజీ డైరెక్టర్ నెట్టింట ఏది పోస్ట్ చేసినా అది ట్రెండింగ్ టాపిక్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. పుష్ప 2 రిలీజ్‌కు ముందు రోజు డిసెంబర్ 4న బెనిఫిట్ షో వేసుకునేందకు రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతించాయి. ప్రతీ టికెట్ ధర రూ.800 (జీఎస్టీ లేకుండా)కు పెంచుకునేందుకు అవకాశమిచ్చాయి. సమకాలీన పరిస్థితులపై తనదైన శైలిలో ట్వీట్స్ చేస్తూ వార్తల్లో నిలిచే వర్మ ఇప్పుడు పుష్ప 2 ది రూల్ ధరల పెంపుపై నెట్టింట జరుగుతున్న చర్చ నేపథ్యంలో పుష్ప 2 ఇడ్లీలు.. అంటూ ఓ కథను షేర్ చేస్తూ తనదైన శైలిలో సెటైర్లు వేశాడు. సుబ్బారావు అనే వ్యక్తి ఒక ఇడ్లీ హోటల్ పెట్టి.. ప్లేట్ ఇడ్లీల ధరను రూ.1000గా పెట్టాడు. సుబ్బారావు అంత ధర పెట్టడానికి కారణం, వాడి ఇడ్లీలు మిగతావారి ఇడ్లీల కంటే చాలా గొప్పవని నమ్ముతున్నాడు. కానీ కస్టమర్‌కు సుబ్బారావు ఇడ్లీలు అంత వర్త్ అనిపించకపోతే, అతను సుబ్బారావు హోటల్‌కు వెళ్లడు. దీని వల్ల నష్టపోయేది సుబ్బారావు ఒక్కడే తప్ప, ఇంకెవ్వరూ కాదు. ‘సుబ్బారావు ఇడ్లీల ధర సామాన్య ప్రజలకు అందుబాటులో లేదని ఎవరైనా ఏడిస్తే.. అది సెవెన్‌స్టార్ హోటల్ సామాన్యులకు అందుబాటులో లేదని ఏడ్చినంత వెర్రితనం’.. అప్పుడు లగ్జరీ కార్లపై, విలాసవంతమైన భవనాలపై, బ్రాండెడ్ బట్టలపై ఎలాంటి ఏడుపూ ఏడవనోళ్లు సినిమా టికెట్ ధరల మీదే ఎందుకు ఏడుస్తున్నారు.. వినోదం (ఎంటర్‌టైన్‌మెంట్) నిత్యావసరమా? ఇల్లు, తిండి, బట్టలు ఈ మూడింటి కన్నా ఎక్కువ అవసరమా?.. వర్మ చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఎక్కువ రేట్ పెట్టి సినిమా చూడటం అనేది పర్సనల్ ఛాయిస్. మరి దీనిపై నెటిజన్లు, మూవీ లవర్స్ ఎలా స్పందిస్తారనేది చూడాలి.